TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD


ఎడిటర్ శివ కుమార్ బిఎస్ సంపుటి : 1 సంచిక : 08 ఆదివారం, జూన్ 21, 2026, పేజీలు - 4 వెల: 5/-

## సిరికొండ పర్యటనలో కేటీఆర్ తీవ్ర ధ్వజం.. మృతుడి కుటుంబానికి రూ.3 లక్షల సాయం!



**హైదరాబాద్ :**కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్లే రాష్ట్రంలో అన్నదాతలు ఆత్మహత్యల శరణు వేడుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం నాడు సిరికొండ మండలం పొన్న గ్రామంలో కేటీఆర్ పర్యటించారు. ఇటీవలే అప్పుల బాధ తట్టుకోలేక బలవన్మరణానికి పాల్పడిన స్థానిక రైతు పాండురంగ నివాసానికి వెళ్లి, అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారిని ఓదార్చి.. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.పంట కొనుగోళ్లలో వైఫల్యం -- పాండురంగ బలిదానం:రైతు పాండురంగ మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని కేటీఆర్ ఆరోపించారు. "కల్లాల్లో పంటను పోసి, కొనుగోలు కేంద్రాల వద్ద వారం రోజులుగా ఎదురుచూసినా అధికారులు పట్టించుకోలేదు. ఓవైపు పంట అమ్ముడుపోక, మరోవైపు అప్పులవాళ్ల ఒత్తిడి భరించలేక పాండురంగ ప్రాణాలు తీసుకున్నాడు. ఈ రోజు తెలంగాణలో వ్యవసాయం చేయాలంటేనే రైతులు భయపడే పరిస్థితిని ఈ ప్రభుత్వం తీసుకొచ్చింది" అని మండిపడ్డారు.రైతుల కుటుంబాలను ఆదుకునేలా బీఆర్ఎస్ తరఫున రూ. 3 లక్షల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఉపసంహరించిన పథకాలు -- రైతు బీమాపై విమర్శలు:గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనను గుర్తుచేస్తూ ప్రస్తుత కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు:మహారాష్ట్రను దాటిన ఆదిలాబాద్ పత్తి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటి నుండి పక్కనే ఉన్న మహారాష్ట్ర కంటే ఆదిలాబాద్ జిల్లా పత్తి సాగులో మొదటి స్థానంలో ఉండేదని, దానికి బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్దీపనలే కారణమని గుర్తు చేశారు.రైతుబంధు ఎక్కడ?: గతంలో కేసీఆర్ ఇచ్చిన 'రైతుబంధు' ఎంతోమంది రైతులకు కొండంత ఆసరాగా నిలిచిందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం దాన్ని పూర్తిగా ముంచేసిందని విమర్శించారు. చివరకు రైతు బీమా ప్రీమియం కూడా కట్టలేని చేతకాని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆత్మహత్యలు చేసుకున్న ప్రతి రైతు కుటుంబానికి రూ. 25 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. "మెడలు వంచైనా సరే రైతు కుటుంబాలకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం వచ్చేలా పోరాడతాం. ఎన్నికలప్పుడు రాజకీయాలు చేద్దాం, కానీ మా మీద ఉన్న కోపాన్ని అమాయక రైతుల మీద చూపించవద్దు" అని హితవు పలికారు.రైతులు ప్రాణాలు తీసుకోవద్దు.. నిలదీయండి: రాష్ట్రంలోని అన్నదాతలకు కేటీఆర్ ఒక బహిరంగ విన్నపం చేశారు. "రైతు లారా.. దయచేసి ఎవరూ అధైర్యపడి బలిదానాలు చేసుకోవద్దు.

## మరోసారి హర్మూజ్‌ను మూసేసిన ఇరాన్



**ఇరాన్ :**పశ్చిమాసియాలో మరోసారి తీవ్ర ఉద్రిక్తత ˇలు నెలకొన్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక శాంతి ఒప్పందానికి గంటల వ్యవధిలోనే ఇరాన్ రెండు పెద్ద షాక్‌లు ఇచ్చింది. లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులు ఆపకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అంతర్జాతీయ చమురు రవా ణాకు గుండెకాయ లాంటి హర్మూజ్ జలసంధిని ఇరాన్ మళ్లీ మూసివేసింది. మరోవైపు, స్విట్జర్లాండ్‌కు తమ దౌత్య బృందాన్ని పంపుతున్నట్లు ప్రకటిస్తూనే అమెరికా తన హామీలను నెరవేర్చే వరకు చర్చల్లో ఎలాంటి పురోగతి ఉండబోదని తేల్చి చెప్పింది.హర్మూజ్?ను మళ్లీ మూసే సిన ఇరాన్‌అగ్రరాజ్యం అమెరికా- ఇరాన్ మధ్య ఈ వారంలోనే డిజిటల్ సంతకాల ద్వారా కుదిరిన తాత్కాలిక శాంతి ఒప్పందం, మునిగిపోయే ప్రమాదంలో పడింది. లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులు , అమెరికా తన -ల నుంచి న్ని నిరసిస్తూ ఇరాన్ ఉమ్మడి సైనిక కమాండ్ సంచలన నిర్ణయం తీసుకుంది.

## ఎస్ఐఆర్ పై అప్రమత్తంగా ఉండాలి.. లేకపోతే నష్టపోతాం



**ఖమ్మం జిల్లా, జూన్ 20:** 'పై అప్రమత్తంగా లేకపోతే అనేక రకాల సమస్యలు ఎదుర్కోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. (శనివారం) పై ముఖ్య కార్యకర్తలతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఖమ్మం నియోజకవర్గంలో 3,02,800 ఓట్లు ఉంటే అందులో సగం ఓట్లు కూడా మ్యాపింగ్ కాలేదన్నారు. లక్షన్నరకు పైగా ఓట్లు పోయే పరిస్థితి కనపడుతోందన్నారు. ఇప్పటికైనా అప్రమత్తం కావాలని.. ప్రతి ఒక్క ఓటుని కాపాడుకోవాలన్నారు. ఓట్లను కాపాడుకోలేకపోతే భవిష్యత్తు రాజకీయం లేదని వ్యాఖ్యానించారు.మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు శాతం ఓట్ల తేడాతోనే గెలవడం జరిగిందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో 55 శాతానికి పైగా ఓట్లు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. అప్రమత్త ంగా లేకపోతే తీవ్రంగా నష్టపోతామని అన్నారు. మమతా బెనర్జీ, స్టాలిన్ ఓడిపోవడానికి కారణాలు, పరిస్థితిలు గుర్తు చేసుకోవాలని నాయకులకు సూచించారు. రాజకీయాల్లో ఉండాలనుకునే వారికి జీవన్మరణ సమస్య తప్పదన్నారు. బీజేపీ కావాలని ఓట్ల తొలగిస్తోందని, మరో పార్టీ మరోలా చేస్తోందని రకరకాల ప్రచారాలు వస్తున్నాయన్నారు. ఈ క్లిష్ట పరిస్థితులలో అప్రమత్తంగా లేకపోతే నష్టపోతామని తెలిపారు. అధికారులకు సహకరించాలని, వారితో కలిసి సమన్వయం చేసుకొని ఓట్లను కాపాడుకోవాలని నేతలకు మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు.

## వీబీజీ రామ్‌జీ చట్టంపై కేంద్రానికి మంత్రి సీతక్క లేఖ



**హైదరాబాద్, జూన్ 20, :**
వీబీజీ రామ్‌జీ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి నిరసన లేఖ రాశామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. నూతన చట్టాన్ని ఉపసంహరించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. నూతన చట్టంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మూడు వేర్వేరు లేఖలు కేంద్రానికి పంపించామని వెల్లడించారు. ఈరోజు (శనివారం) హైదరాబాద్‌లోని సచివాలయంలో మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌ను యథాతథంగా కొనసాగించి గ్రామీణ పేదల ఉపాధి హక్కును కేంద్రం కాపాడాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల అధికారాలను బలహీనపరిచే నిబంధనలని వెంటనే సవరించాలని విజ్ఞప్తి చేశారు. వీబీజీ రామ్‌జీ నిధుల కేటాయింపు విధానం పేదలు, దళితులు, గిరిజనులకు అన్యాయం చేస్తోందని పేర్కొన్నారు.పనిదినాల ఆధారంగానే నిధుల కేటాయింపు జరగాలి ..రాష్ట్రాన్ని ఒకే యూనిట్‌గా చూడకుండా గ్రామస్థాయి ఉపాధి అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. ఆదిలాబాద్, ములుగు, కుమురంభీం, ఆసిఫాబాద్ వంటి వెనుకబడ్డ ప్రాంతాల అవసరాలు విస్మరించొద్దని అన్నారు. గ్రామ పంచాయతీల్లో నమోదైన వాస్తవ పనిదినాల ఆధారంగానే నిధుల కేటాయింపు జరగాలని సూచించారు. నిధుల పంపిణీ విషయంలో కేంద్రం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని చెప్పుకొచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వీబీజీ రామ్‌జీ పరిధిలో అనుమతించాలని కోరారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు గతంలోలాగే 90 రోజుల ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత భూ అభివృద్ధి పనులను తొలగిస్తే చిన్న రైతులకు నష్టమని చెప్పారు. 60 రోజుల తప్పనిసరి ఉపాధి విరామం గ్రామీణ పేదల ఆదాయాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. ఆదివాసీ గిరిజన ప్రాంతాలు, నీటి ఎద్దడి ప్రాంతాలకు 60 రోజుల నిషేధం నుంచి మినహాయింపు ఇవ్వాలని సూచించారు.

## పెండింగ్ అంశాల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి




**హైదరాబాద్:** కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి మరోసారి లేఖ రాశారు. ఈమేరకు మెట్రో రైలు పెండింగ్ అంశాల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఐఆర్?ఎఫ్?సీ ఫైనాన్సింగ్, మెట్రో ఫేజ్?-2 అంశాలపై చర్చించాలని అందులో కోరారు. ఈనెల 16న ఇదే విషయమై కిషన్? రెడ్డికి లేఖ రాసినట్లు గుర్తు చేసిన రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి సమావేశం ఏర్పాటు చేయాలని మరోసారి విజ్ఞప్తి చేశారు.మెట్రో రైలు రాష్ట్రానికి అత్యంత కీలకం : జూన్? 22,23 తేదీల్లో తాను ఢిల్లీలో ఉంటానని కిషన్? రెడ్డికి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తామిద్దరం కలిసి అశ్వినీ వైష్ణవ్?ను కలిసేలా సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మెట్రో రైలు రాష్ట్రానికి, హైదరాబాద్?కు అత్యంత కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్టు అని, పెండింగ్ అంశాలపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవడం అవసరమని లేఖలో పేర్కొన్నారు. రైల్వే మంత్రితో భేటీ సమయంలో చర్చకు అవసరమైన వివరాలు తీసుకొస్తానని తెలిపారు. ఒప్పందాలు, సంబంధిత పత్రాల కాపీలను తీసుకొస్తానన్నారు. సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలపాలని కిషన్? రెడ్డిని రేవంత్ రెడ్డి కోరారు.కేంద్రం నిధులు విడుదల చేసేలా చొరవ చూపాలి : హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణ, ఐఆర్ఎఫ్‌సి రుణ నిధుల కోసం కేంద్రం తక్షణమే విడుదల చేసేందుకు చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఇటీవల రాసిన బహిరంగ లేఖలో కోరారు. ఈ విషయంపై చర్చించేందుకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేయాలని ఆ లేఖలో కోరారు.హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 మూడు కారిడార్లలోని 69 కిలోమీటర్ల మేర ప్రయాణికులకు సేవలను అందిస్తోంది. పెరిగిన జనాభా, పట్టణ విస్తరణకు అనుగుణంగా మెట్రో నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2 ప్రతిపాదనలను కేంద్రప్రభుత్వానికి సమర్పించింది. ఈ ప్రతిపాదనలలో మొత్తం 7 కారిడార్లతో 122.9 కిలోమీటర్ల రూట్? ఉంది. దీని అంచనా వ్యయం సుమారు రూ.38,595 కోట్లుగా ఉంది. ఫేజ్-1 ను ప్రైవేటుగా నిర్వహించడం, ఫేజ్-2ను వేరొక సంస్థాగత యంత్రాంగం కింద అమలు చేయడంపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ పలు అభ్యంతరాలను లేవనెత్తిన విషయం తెలిసిందే. వాటిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణాత్మకంగా అంగీకరించింది.మొత్తం రూ.15,000 కోట్ల లావాదేవీలు : మొత్తం మెట్రో వ్యవస్థ ఒకే నెట్‌వర్క్‌పై నడిచేవిధంగా చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్?-1ను తన అధీనంలోకి తీసుకుంది. దీనిలో భాగంగా ఈక్విటీ కొనుగోలు కోసం రూ. 1,461.47 కోట్లు, ప్రాజెక్ట్? అప్పుల రీఫైనాన్సింగ్?కు రూ.13,538.53 కోట్లు కలిపి మొత్తం రూ.15 వేలకోట్ల లావాదేవీలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించింది. ఈ కమిటీకి క్షటంద్రం తరఫున ఉత్తర ప్రదేశ్ మెట్రో ఎండీ సుశీల్ కుమార్‌ను నామినేట్ చేశారు. ఈ ప్రాజెక్ట్?ను ఐఆర్?ఎఫ్?సీ క్షుణ్ణంగా పరిశీలించి రుణ మంజూరు కోసం సంతకాలు చేసింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చింది. ఆర్‌బీఐ ద్వారా డైరెక్ట్ డెబిట్‌కు అంగీకరించింది. ఐఆర్ఎఫ్‌సీ రూల్స్? ప్రకారం, మొదటి విడత నిధుల విడుదల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 84.32 కోట్ల ముందస్తు ఫీజును చెల్లించింది.

## సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో 1-డే కౌంట్‌డౌన్ ఈవెంట్



**హైదరాబాద్, జూన్ 20:**
12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రత్యేకంగా 1-డే కౌంట్‌డౌన్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ఎంపీలు లక్ష్మణ్, ఈటెల రాజేందర్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 12వ ప్రపంచ యోగా దినోత్సవం కౌంట్ డౌన్ కార్యక్రమానికి అందరికీ స్వాగతమని అన్నారు. రేపు(ఆదివారం) 200 దేశాలు అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల్లో పాల్గొంటాయని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోల్‌కతాలో జరిగే యోగా వేడుకల్లో పాల్గొంటరని కిషన్ రెడ్డి తెలిపారు. గత 12 ఏళ్లుగా కోల్‌కతాలో యోగా దినోత్సవ వేడుకలు జరగలేదన్నారు. యోగా డే సెలబ్రేషన్స్ కోసం నెల రోజులుగా అందరూ కలిసి ఏర్పాట్లు చేస్తున్నారని చెప్పారు. గత ఏడు సంవత్స రాలుగా యోగా వేడుకలకు 24 గంటల ముందు కౌంట్ డౌన్ కార్యక్రమం హైదరా బాద్‌లో నిర్వహిస్తున్నామని కిషన్ రెడ్డి తెలిపారు.

## ఏపీని దేశానికే ఆధ్యాత్మిక హబ్‌గా మారుస్తాం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆధ్యాత్మిక హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పుర స్కరించుకుని రాజధాని అమరావతి పరిధిలోని చారిత్రక ఉండవల్లి గుహల వద్ద రాష్ట్ర ప్రభుత్వం 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. ఈ వేడుకల్లో పతంజలి యోగపీఠ్ అధినేత యోగా గురు బాబా రామ్‌దేవ్, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌లతో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. బాబా రామ్‌దేవ్ శిక్షణలో యువతీ యువకులు ప్రదర్శించిన అద్భుతమైన యోగాసనాలను సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సమాజంలో యువత ఎదుర్కొంటున్న మానసిక సవాళ్లపై ఆందోళన వ్యక్తం చేశారు.టెక్నాలజీకి బానిస కావొద్దు: "ప్రస్తుత డిజిటల్ యుగంలో యువత విపరీతమైన పోటీ, పని ఒత్తిడితో సతమతమవుతోంది. యువత కేవలం సాంకేతికతకు బానిసలు కాకుండా.. మెదడుకు, శరీరానికి సంపూర్ణ విశ్రాంతినిచ్చే యోగాను అలవర్చుకోవాలి. ప్రస్తుత తరానికి 'ఆధ్యాత్మికతతో కూడిన సాంకేతికత' ఎంతో అవసరం" అని సీఎం పిలుపునిచ్చారు.

## 27 లక్షల మంది విద్యార్థులకు విజయ పాలు అందిస్తాం



**హైదరాబాద్, జూన్ 20, :**
పాడి రైతుకు భరోసా కల్పిస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. విజయ డెయిరీకి ప్రభుత్వ అండగా ఉంటుందని మాటిచ్చారు. 27 లక్షల మంది విద్యార్థులకు 'విజయ' పాలు అందించేందుకు కసరత్తు చేస్తున్నామని వివరించారు. (శనివారం) సచివాలయంలో పాల సేకరణ, వినియోగంపై భట్టివిక్రమార్క ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పాల ఉత్పత్తిపై సమగ్ర నివేదిక కోరారు. ఈ సందర్భంగా మీడియాతో భట్టివిక్రమార్క మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలకు విజయ డెయిరీ పాలు అందజేస్తామని చెప్పుకొచ్చారు. పాడి రైతులకు బకాయిలు లేకుండా చెల్లింపులు చేస్తామని తెలిపారు. రైతులకు సమయానికి బిల్లులు చెల్లించాలని ఆదేశించారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పాడి పరిశ్రమే వెన్నెముక..పాలిచ్చే పశువుల అసలు సంఖ్య గుర్తించాలని అధికారులకు మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పాడి పరిశ్రమే వెన్నెముక అని వ్యాఖ్యానించారు. రైతులకు అదనపు ఆదాయ వనరుగా పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతోందని తెలిపారు. పాల ధరలపై స్పష్టమైన విధానం అవసరమని అన్నారు. సంక్షేమ శాఖల నుంచే నేరుగా బిల్లుల చెల్లింపులు చేయాలని ఆదేశించారు. రైతులకు బకాయిలు లేకుండా ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని చెప్పారు. తెలంగాణలో పాల ఉత్పత్తి పెంపునకు ఆధునిక విధానాలు పాటిస్తామని వెల్లడించారు. పాడి పరిశ్రమను లాభసాటిగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ఈ చర్యలు చేపడతామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

ఆదివారం,
జూన్ 21, 2026

TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD



## మిత్రా హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం విజయవంతం



**ఆదాబ్ సైబరాబాద్, కూకట్‌పల్లి :** మిత్రా హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నం. 2140/2006 ఆధ్వర్యంలో శనివారం నిర్వహిం చిన జనరల్ బాడీ సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సమావేశానికి కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై అసోసియేషన్ కార్యకలాపాలకు తమ మద్దతు ప్రకటించారు.సమావేశంలో కాలనీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. కాలనీవాసులు పలు అంశాలపై తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించగా, అసోసియేషన్ కార్యవర్గం వాటిని స్వాగతించింది.ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన సభ్యులందరికీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధి కోసం సభ్యులు చూపుతున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.అనంతరం మిత్రా హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన జనరల్ బాడీ ఎన్నికలను నిర్వహించేందుకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించాలని సభ్యులు సూచించారు.ఎన్నికల తేదీ, నామినేషన్ల ప్రక్రియ, అర్హతలు మరియు ఇతర పూర్తి వివరాలను వచ్చే 24 గంటల్లో ప్రకటిస్తామని అసోసియేషన్ కార్యవర్గం వెల్లడించింది.కాలనీ అభివృద్ధి, సంక్షేమం కోసం భవిష్యత్తులో కూడా సభ్యులందరూ ఇదే విధంగా సహకరించాలని కార్యవర్గం కోరింది.

## సాయి అనురాగ్ కాలనీలో ఎస్సీ కార్యాలయాన్ని ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**ఆదాబ్ సైబరాబాద్, బాచుపల్లి :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి పరిధి సాయి అనురాగ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్సీ కార్యాలయాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొలన్ హన్మంత్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పార్టీ కార్యాలయాలు పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికలుగా మారాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యకర్తలు ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఇలాంటి కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పార్టీ బలోపేతంతో పాటు సామాజిక న్యాయం, సంక్షేమం లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ వీరేందర్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, జనార్ధన్ రావు, శంకర్రావు, కిరణ్, భాష, విక్రం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో భారీ సంఖ్యలో కేసుల పరిష్కారం







**ఆదాబ్ సైబరాబాద్, కూకట్‌పల్లి జోన్:** మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం కూకట్‌పల్లి కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం. వెంకటేశ్వరరావు, 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ రామ్ ప్రసాద్, ఇతర న్యాయమూర్తులు, డీసీపీ రితి రాజ్, కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సురేందర్ గౌడ్ తదితరులు సంయుక్తంగా ప్రారంభించారు.లోక్ అదాలత్‌లో వివిధ రకాల సివిల్, క్రిమినల్, మోటార్ ప్రమాద పరిహారం, చెక్ బౌన్స్ తదితర కేసులకు సంబంధించిన పక్షాలు పెద్ద సంఖ్యలో హాజరయ్యాయి. పరస్పర అవగాహన, రాజీ మార్గం ద్వారా అనేక కేసులు విజయవంతంగా పరిష్కారమయ్యాయి.
ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ, లోక్ అదాలత్‌ల ద్వారా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో కేసులను పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు అధికారులు, లిటిగెంట్లు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేశారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్

**ఆదాబ్ సైబరాబాద్, కూకట్‌పల్లి :** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడలోని సఫారీ నగర్‌లో ఉన్న న్యూ బ్లూమ్ హై స్కూల్‌లో యోగా అవగాహన, సాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ యోగా గురువు వి. రామారావు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కాలనీవాసులతో కలిసి యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన సాధనలను నిర్వహించారు. విద్యార్థులలో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే పలు యోగాసనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరించారు.
ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ, యోగా అనేది కేవలం వ్యాయామ విధానం మాత్రమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే జీవన విధానమని అన్నారు. ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రధానాంశం "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం




యోగా" అని పేర్కొంటూ, యోగా ద్వారా శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు.
క్రమబద్ధమైన యోగా సాధన వల్ల కండరాలు బలపడటంతో పాటు రక్తప్రసరణ, జీవక్రియ మెరుగుపడి శరీర సౌష్టవం పెరుగుతుందని తెలిపారు. అలాగే ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యలను అధిగమించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఆరోగ్యవంతమైన జీవనశైలికి యోగాతో పాటు సమతుల ఆహారం, తగినంత నీటి సేవనం, శారీరక చలనం, సరైన విశ్రాంతి, సానుకూల ఆలోచనలు కూడా అవసరమని సూచించారు. ధూమపానం, మద్యపానం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.యోగశాస్త్ర పితామహుడు మహర్షి పతంజలి సేవలను స్మరించుకుంటూ, యోగా ద్వారా వ్యక్తి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక వికాసాన్ని సాధించగలడని తెలిపారు. "వ్యాధి లేని శరీరం -- వేదన లేని మనస్సు" లక్ష్య సాధనకు యోగా ఉత్తమ మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ బ్లూమ్ హై స్కూల్ కరస్పాండెంట్ కిరణ్, యోగా ట్రైనర్ లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గంగల గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు."యోగం ఆరోగ్యానికి మార్గంఆరోగ్యమే ఆనందమయ జీవితానికి పునాది" అనే సందేశంతో కార్యక్రమం విజయవం తంగా ముగిసింది.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు వెంటనే అప్పీల్ పిటిషన్లు దాఖలు చేయాలి: ఆకుల సతీష్



**ఆదాబ్ సైబరాబాద్, మేడ్చెల్-మల్కాజిగిరి :** బాచుపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకుని హైకోర్టులో అప్పీల్ పిటిషన్లు దాఖలు చేయాలని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బాచుపల్లి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, బాచుపల్లి మండల పరిధిలోని సుమారు 26 ఎకరాల ప్రభుత్వ భూముల రక్షణ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నిజాంపేట్ గ్రామ సర్వే నెం. 325లోని 14 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించిన /361/2019 కేసులో గౌరవ హైకోర్టు 10920, 11110 11897 శీట 2020లో ఇచ్చిన తీర్పుపై వెంటనే అప్పీల్ దాఖలు చేయాలని కోరారు.అదేవిధంగా నిజాంపేట్ గ్రామ సర్వే నెం. 233/23, 233/24, 233/25, 233/26లలోని సుమారు 12 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించిన ౹ాతీశీఎవవఐఅస్త్రం 1741/2008, 3586 2014,191822 శీట 2014 కేసుల్లో ప్రభుత్వ హక్కులను పరిరక్షించేందుకు తక్షణ న్యాయపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.బాచుపల్లి గ్రామ సర్వే నెం. 454లోని ప్రభుత్వ భూమి, చెరువు కట్ట బఫర్ జోన్ ఆక్రమణలు, అక్రమ రహదారి నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యు లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరారు.హైకోర్టు తీర్పులు వెలువడి ఐదు నెలలు గడిచినా అప్పీల్ పిటిషన్లు దాఖలు చేయక౯పోవడం అధికారుల



నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్, అరుణ్, ఈశ్వర్ రెడ్డి, చందు, రంగనాయకులు, ఎల్ల స్వామి, అనుమయ్య, నరోతం రెడ్డి, కవిత రెడ్డి, సాయినగర్ కృష్ణ, పీబీ శ్రీనివాస్, అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# యుక్త వయస్సులో ఉన్నప్పుడు చాలా మంది నిర్లక్ష్యం చేసే విషయాలు ఇవే.. పెద్దయ్యాక వ్యాధులకు దారి తీస్తాయి..

యువకుల్లో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం సాధారణంగా కనిపించే విషయం. ఇప్పుడేం కాదు, తర్వాత చూసుకుంటాం అనే భావనతో చాలామంది తమ ఆహారం, నిద్ర, ఒత్తిడి వంటి అంశాలను పట్టించుకోరు. అయితే 20 ఏళ్ల వయస్సులో చేసే చిన్న చిన్న తప్పులు 40 ఏళ్లకు చేరుకునే సమయానికి పెద్ద ఆరోగ్య సమస్యలుగా మారే ప్రమాదం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా జీర్ణవ్యవస్థ ఆరోగ్యం, శక్తి స్థాయిలు, మానసిక ఆరోగ్యం, జీవక్రియలపై ఈ అలవాట్లు దీర్ఘకాలిక ప్రభావం చూపుతాయని చెబుతున్నారు. జీర్ణవ్యవస్థ ఆరోగ్యం శరీరంలోని అనేక కీలక వ్యవస్థలకు పునాది వంటిదని నిపుణులు పేర్కొంటున్నారు. శక్తి, మానసిక స్థితి, చర్మ ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, ఏకాగ్రత వంటి అంశాలు కూడా పేగుల ఆరోగ్యంతో ముడిపడి ఉంటాయి. అందువల్ల చిన్న వయస్సు నుంచే జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవడం అవసరం.నిద్ర, ఒత్తిడి, వ్యాయామం..నిద్ర విషయంలో చాలామంది చేసే పొరపాటు రాత్రిళ్లు తక్కువగా నిద్రపోయి, తర్వాత ఎప్పుడో ఆ లోటును పూడ్చుకోవచ్చని భావించడం. అయితే కోల్పోయిన నిద్రను పూర్తిగా తిరిగి పొందడం సాధ్యం కాదని నిపుణులు చెబుతున్నారు. నిరంతరం నిద్రలేమితో బాధపడటం జీవసంబంధ వృద్ధాప్య ప్రక్రియను వేగవంతం చేయడంతోపాటు జీవక్రియ సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక ఒత్తిడి కూడా శరీరానికి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలిక మానసిక ఒత్తిడి పేగుల పనితీరుపై ప్రభావం చూపడమే కాకుండా మొత్తం శరీర ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఒత్తిడిని నియంత్రించేందుకు ధ్యానం, యోగా, వ్యాయామం వంటి పద్ధతులు ఉపయోగపడతాయి. 20 ఏళ్ల వయస్సులో తీసుకునే ఆహారపు అలవాట్లు భవిష్యత్తులో



ఆరోగ్యాన్ని నిర్ణయిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాలను తరచూ తీసుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ఫ్యాటీ లివర్ వంటి సమస్యలు ఒక్కసారిగా రావు. సంవత్సరాల పాటు కొనసాగిన అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల ఫలితంగా అవి నెమ్మదిగా అభివృద్ధి చెందుతాయి.ఫైబర్, ఆరోగ్యకరమైన జీవనశైలి..పీచు పదార్థాలు (ఫైబర్) తగిన మోతాదులో తీసుకోకపోవడం కూడా ఒక ప్రధాన సమస్యగా నిపుణులు గుర్తిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలామంది రోజుకు అవసరమైన దానికంటే చాలా తక్కువ ఫైబర్ మాత్రమే తీసుకుంటున్నారు. ఫైబర్ సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడటంతోపాటు గుండె జబ్బులు, కొలొరెక్టల్ క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, 20 ఏళ్ల వయస్సులోనే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. సమతుల ఆహారం, తగిన నిద్ర, ఒత్తిడి నియంత్రణ, క్రమం తప్పకుండా వ్యాయామం, పీచు పదార్థాలు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం వంటి అలవాట్లు దీర్ఘకాలిక ఆరోగ్యానికి బలమైన పునాదిగా నిలుస్తాయి.

## లివర్ ఆరోగ్యానికి కాఫీ మేలు చేస్తుందా.. బ్లాక్ కాఫీ వల్ల ఉపయోగాలు ఏమిటి..?

ప్రపంచవ్యాప్తంగా ఫ్యాటీ లివర్ సమస్య వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, రోజువారీ ఆహారపు అలవాట్లలో చిన్న మార్పులు కూడా కాలేయ ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అలాంటి వాటిలో బ్లాక్ కాఫీ ఒకటి. ఉదయం నిద్రలేవగానే చాలామంది తాగే ఈ పానీయం కేవలం చురుకుదనాన్ని పెంచడానికే కాకుండా కాలేయాన్ని రక్షించడంలో కూడా సహాయపడుతుందని తాజా సమాచారం సూచిస్తోంది. నియమితంగా కాఫీ తాగే వ్యక్తుల్లో ఫ్యాటీ లివర్ వ్యాధి వచ్చే ప్రమాదం తక్కువగా ఉండటంతోపాటు, ఇప్పటికే ఈ సమస్య ఉన్నవారిలో వ్యాధి పురోగతి నెమ్మదిగా సాగుతుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే కాలేయంలో మచ్చలు ఏర్పడే ఫైబ్రోసిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా కాఫీ ఉపయోగపడుతుందని వారు వివరిస్తున్నారు.లివర్ ఫ్రెండ్లీ పానీయం..కాఫీ కాలేయానికి మేలు చేయడానికి ప్రధాన కారణం ఇందులో ఉండే సహజ సమ్మేళనాలే. ముఖ్యంగా క్లోరోజెనిక్ యాసిడ్, కెఫిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో వాపులను తగ్గించే లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి కణాలను దెబ్బతినకుండా కాపాడటంతోపాటు జీవక్రియలను మెరుగుపరచడంలోనూ సహాయపడతాయి. శరీరంలోని అన్ని ప్రధాన జీవక్రియలలో కాలేయం కీలక పాత్ర పోషిస్తుంది. కాబట్టి కాఫీలోని యాంటీ ఆక్సిడెంట్లు వాపును నియంత్రించడం, జీవక్రియలను మెరుగుపరచడం ద్వారా కాలేయ ఆరోగ్యానికి



పరోక్షంగా మద్దతు ఇస్తాయి. అందుకే బ్లాక్ కాఫీని లివర్-ఫ్రెండ్లీ పానీయంగా పరిగణిస్తారు. అయితే కాఫీ మాత్రమే ఫ్యాటీ లివర్ సమస్యకు పరిష్కారం కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి అధిక బరువు, శారీరక శ్రమ లేకపోవడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, మధుమేహం వంటి కారణాలతో ముడిపడి ఉంటుంది. ఈ పరిస్థితుల్లో కాలేయంలో అధిక కొవ్వు పేరుకుపోయి వాపు, మచ్చలు, తీవ్రమైన సందర్భాల్లో కాలేయ వైఫల్యానికి కూడా దారితీస్తుంది. కాబట్టి కాఫీ తాగడం వల్ల మాత్రమే ఫ్యాటీ లివర్ పూర్తిగా తగ్గిపోతుందని భావించడం సరైంది కాదు. సమతుల ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, బరువు నియంత్రణ, మద్యం వినియోగాన్ని తగ్గించడం, వైద్య పరీక్షలు చేయించుకోవడం వంటి అంశాలు కూడా అంతే ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.
బ్లాక్ కాఫీ మేలు..కాఫీ ఎంపిక విషయంలో కూడా జాగ్రత్త అవసరం. పాలు కలపకుండా బ్లాక్ కాఫీ తాగడం ఉత్తమమని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా అధిక చక్కెర, సిరప్‌లు, విప్డ్ క్రీమ్ కలిపిన కాఫీ పానీయాలను నివారించాలని సూచిస్తున్నారు. ఇవి బరువు పెరగడానికి, జీవక్రియ సమస్యలకు కారణమై ఫ్యాటీ లివర్ పరిస్థితిని మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉంటుంది. సాధారణంగా ఆరోగ్యవంతులైన పెద్దలు రోజుకు రెండు నుంచి మూడు కప్పుల బ్లాక్ కాఫీ తాగవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అయితే కెఫిన్‌కు సున్నితంగా స్పందించే వారు, గర్భిణులు, గుండె లేదా ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారు, ఆందోళన సమస్యలు లేదా నిద్రలేమితో బాధపడేవారు, కొన్ని మందులు వాడుతున్నవారు కాఫీ పరిమాణాన్ని పెంచే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. కెఫిన్ వినియోగాన్ని తగ్గించాలని భావించే వారికి డీకెఫినేటెడ్ కాఫీ కూడా ఒక ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది. ఆరోగ్యకరమైన జీవనశైలితోపాటు పరిమిత మోతాదులో బ్లాక్ కాఫీ తీసుకోవడం కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయకారిగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

TGTEL/26/A4985
ఆదివారం, జూన్ 21, 2026


# హైదరాబాద్‌లో కొత్త ఎలివేటెడ్ కారిడార్.. ఈ ప్రాంతాల మీదుగానే, ట్రాఫిక్ కష్టాలకు చెక్

హైదరాబాద్ : ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం సరికొత్త వ్యూహాత్మక ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న రోజువారీ ట్రాఫిక్ చిక్కులకు శాశ్వత చెక్ పెట్టడంతో పాటు నగరం నడిబొడ్డు నుంచి ఔటర్ రింగ్ రోడ్డు, శంషాబాద్ విమానాశ్రయానికి వేగంగా చేరుకునేందుకు హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ కీలక చర్యలు చేపట్టింది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లో ఉన్న పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఫిలింనగర్, టీహబ్ మీదుగా గచ్చిబౌలి శిల్పా లేఅవుట్ వరకు నిర్మించ తలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్‌కు అదనంగా మరో సరికొత్త రోడ్డును అనుసంధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రతిష్టాత్మక ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్టును దాదాపు రూ.1,656 కోట్ల భారీ వ్యయంతో చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ కారిడార్ ప్రయాణం బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12 నుంచి ప్రారంభమై ఫిలింనగర్, జడ్జీస్ కాలనీ,



దుర్గంచెరువు, టీహబ్, శిల్పా లేఅవుట్ మీదుగా ఔటర్ రింగ్ రోడ్డుకు కనెక్ట్ చేయనున్నారు. దాదాపు 9 కిలోమీటర్ల మేర సుదీర్ఘంగా సాగే ఈ భారీ ఎలివేటెడ్ కారిడార్ ద్వారా నగరంలోకి వచ్చేవారు, వెళ్లేవారు ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా నేరుగా ప్రయాణించవచ్చు. ఈ రహదారిపై వాహనాల రాకపోకల సౌకర్యార్థం రోడ్డు నెం.82 , నార్నె రోడ్డు, రోడ్డు నెం.52, ఐటీసీ కోహినూర్ రోడ్డు, టీహబ్ జంక్షన్, ఔరో రియాల్టీ జంక్షన్ల వద్ద అత్యాధునిక ఎంట్రీ, ఎగ్జిట్ ర్యాంపులు ఏర్పాటు చేయనున్నారు అయితే, ఈ కారిడార్ వల్ల కలిగే రవాణా ప్రయోజనాలను మరింత పెంచేందుకు హెచ్ ఎండీఏ అధికారులు డిజైన్‌లో ఒక మార్పును తీసుకొచ్చారు. ప్రస్తుతం మెహిదీపట్నం పరిధి లోని నానల్‌నగర్ జంక్షన్ మూడు వైపుల దారు లతో కూడి ఉంది. ఈ ప్రాంతంలో కొత్తగా ఉత్తరం వైపు ఒక సరికొత్త రోడ్డును ప్రతిపాది ంచడం ద్వారా నానల్‌నగర్‌ను నలువైపులా అనుసంధానించే అంతర్జాతీయ స్థాయి జంక్షన్‌గా మార్చనున్నారు. కేవలం ఒక కిలోమీటర్ పొడవు మాత్రమే ఉండే ఈ నూతన లింక్ రోడ్డును, రక్షణ శాఖకు చెందిన భూముల అంచు మార్గం గుండా నేరుగా ఫిలింనగర్ రోడ్డు నంబర్ 82 వద్ద ఉన్న ఎలివేటెడ్ కారిడార్‌కు కనెక్ట్ చేసేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఈ సరికొత్త కనెక్టివిటీ అందుబాటులోకి వస్తే.. శిల్పా లేఅవుట్, ఐటీ కారిడార్ వైపు నుంచి వచ్చే వాహనదారులు మెహిదీపట్నం, టోలిచౌకి వైపు వెళ్లాలనుకుంటే ఫిలింనగర్ రోడ్డు నంబర్ 82 వద్ద సులభంగా ఎగ్జిట్ కావచ్చు. అదేవిధంగా.. మెహిదీపట్నం, పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే వైపు నుంచి వచ్చే వాహనాలు వేగంగా శిల్పా లేఅవుట్ ఎలివేటెడ్ కారిడార్‌పైకి చేరుకోవడానికి ప్రత్యేకంగా ఒక ర్యాంప్‌ను నిర్మిస్తారు. ఈ విధంగా ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వల్ల వాహనదారులు తమ అవసరాన్ని బట్టి గచ్చిబౌలి శిల్పాలేఅవుట్ వైపు, మెహిదీపట్నం వైపు లేదా పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ వైపు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణించవచ్చు. ఈ ప్రతిపాదిత మార్గంపై ప్రస్తుతం పూర్తిస్థాయి భూసార, మౌలిక సర్వేలు జరుగుతున్నాయని ఇవి ముగిసిన వెంటనే డీపీఆర్‌ను ప్రభుత్వం ముందుంచనున్నట్లు హెచ్ఎండీఏ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశం ఇదే.. ఆందోళన వద్దు

హైదరాబాద్, జూన్ 20: తెలంగాణ రాష్ట్రంలో జూన్ 25 నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో) సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జూన్ 15 నుంచి జూన్24 వరకు సన్నాహక ప్రక్రియ జరుగుతుందని.. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫాం అందజేసే ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. మిస్‌అయిన వారికి ఫాం 6తో మరోమారు ఎన్యూమరేట్ ఫాం అందజేసే అవకాశం ఉందన్నారు. జులై 31న ఓటర్ల డ్రాఫ్ట్ జాబితా విడుదల చేస్తామని, జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుం దన్నారు. అన్ని రాజకీయ పార్టీలు సహకరి ంచాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు సీఈవో వెల్లడించారు.ఓటరు జాబితాలో ప్రస్తుతం ఎక్కడ ఓటు ఉందో అదే అడ్రస్‌కు ఎన్యూ మరేషన్ ఫాం వస్తుందని సీఈవో తెలిపారు. ఆ అడ్రస్‌లో ఓటరు



లేకపోతే అతని ఓటు అక్కడ తొలగించబడుతుందన్నారు. ప్రస్తుతం ఉంటున్న అడ్రస్‌తో మళ్లీ ఓటరు ఫాం8తో ఓటును ఎన్రోల్మెంట్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశం ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయడమని.. ఓటర్లను తొలగించడం కాదు స్పష్టం చేశారు. 24 ఏళ్లుగా ఇక్కడ ఓటర్ జాబితా శుద్ధి జరగలేదన్నారు. ఈ మధ్య కాలంలో చాలా మంది మృతి చెంది ఉంటారని.. కొందరు వలస వెళ్లి ఉంటారని తెలిపారు. వాటన్నింటినీ సరి చేయడమే ఉద్దేశమని చెప్పారు. ఇందులో రాజకీయ ప్రేరేపితం ఏమీ ఉందన్నారు.

# ఇది ప్రజా పాలన కాదు.. ప్రజలను హింసించే పాలన.



కుత్బుల్లాపూర్, జూన్ 20: కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తీవ్రంగా మండిపడ్డారు. ప్రజలను నానాయాతన పెడుతూ రాష్ట్రాన్ని పూర్తిగా అధోగతి పాలు చేస్తుందని విమర్శించారు. హైదరాబాద్ చింతల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేపీ వివేకానంద మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ది పేరుకే ప్రజాపాలన.. వాస్తవానికి ప్రజలను హింసించే పాలనగా సాగుతుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాక్షస పాలన సాగుతోందని ఆరోపించారు.పదేళ్ల పాటు కేసీఆర్ పాలనలో వ్యవసాయాన్ని ఒక పండుగలా మార్చారని కేపీ వివేకానంద తెలిపారు. రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, కడుపులో పెట్టుకుని చూసుకున్నారని కొనియాడారు. సకాలంలో విత్తనాలు, యూరియా అందించడమే కాకుండా, సమయానికి 'రైతు బంధు' డబ్బులను నేరుగా రైతుల ఖాతాల్లో వేసి, పండించిన ప్రతి ధాన్యాన్ని కొనుగోలు చేసి అన్నదాతకు బంగారు బాట వేశారని పేర్కొన్నారు. కానీ నేడు రేవంత్ రెడ్డి రాక్షస పరిపాలనలో రైతులంతా హింసను అనుభవిస్తున్నారని, రైతులకు నరకం చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బండి భగీరథ్‌కు బెయిల్ - చర్లపల్లి జైలు నుంచి విడుదల

హైదరాబాద్ :పోక్సో కేసులో అరెస్టైన బండి భగీరథ్‌కు బెయిల్ మంజూరైంది. మేడ్చల్ మల్కాజిగిరి కోర్టు ఆయనకు వారం రోజులపాటు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. దీంతో చర్లపల్లి జైలు నుంచి అధికారులు ఆయన్ని విడుదల చేశారు. బాలిక ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబా ద్ పోలీసులు బగీరథ్‌ను మే 16న అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. సుమారు నెల రోజుల పాటు భగీరథ్ చర్లపల్లి జైలులో ఉన్నారు. ప్రస్తుతం బొయిల్ మంజూరు కావడంతో పోలీసులు ఆయ నను జైలు నుంచి విడుదల చేశారు.అసలేం జరిగింది : బండి భగీరథ్?పై నమోదైన పోక్సో కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉంది. 2025 జూన్‌లో కామన్ ఫ్రెండ్స్ ద్వారా తనకు బండి భగీరథ్‌తో పరిచయం ఏర్పడిందని, అక్టోబర్, డిసెంబర్ 2025 మధ్య కాలంలో భగీరథ్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, మద్యం సేవించాలని



ఒత్తిడి చేశాడని బాధిత మైనర్ బాలిక ఆరోపించింది. మైనర్ బాలిక ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. బాలల లైంగిక నేరాల నిరోధక చట్టం (పోక్సో)తో పాటు, తీవ్రమైన లైంగిక దాడి ఆరోపణల కింద భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని కఠినమైన సెక్షన్లను పోలీసులు ఈ కేసులో చేర్చారు.14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ : మేడ్చల్ మెజిస్ట్రేట్ ఎదుట పోలీసులు బాధితురాలితో పాటు ఆమె తల్లి వాంగ్మూలాలను నమోదు చేశారు. అనంతరం పోలీసులు మరికొన్ని సెక్షన్లు యాడ్ చేశారు. అనంతరం మే 16న నాటకీయ పరిణామాల మధ్య బండి భగీరథ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. న్యాయస్థానం రిమాండ్ విధించడంతో భగీరథ్? అప్పటి నుంచి చర్లపల్లి జైలులో ఉన్నారు. బయటకు వచ్చాడు.వారిపై కేసులు నమోదు : మరో వైపు ఈ కేసుకు సంబంధించి పలువురు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు భగీ రథ్‌కు మద్దతుగా, కేసును తప్పుదోవ పట్టించేలా వీడియోలు, ఫొటోలు వైరల్ చేశారనే ఆరోపణలపై పేట్ బషీరాబాద్ పోలీసులు పలువురిపై నమోదు చేసిన సంగతి తెలిసిందే.

# ఆస్తుల పరిరక్షణ కోసమే హైడ్రా డిజాస్టర్ కోసం కాదు

హైదరాబాద్, జూన్ 20, : హైడ్రాపై దుష్ప్రచారం జరుగుతోందని.. పనిగట్టుకుని తమను కొందరు బద్నాం చేస్తున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ఉండాలని తెలిపారు. దోపిడీకి గురికాకుండా ఉండాలని ప్రత్యేక తెలంగాణ కోసం ఇక్కడి ప్రజలు కొట్లాడారని తెలిపారు. హైడ్రా ద్వారా లక్ష పదివేల కోట్ల ఆస్తులు కాపాడమని వివరించారు. (శనివారం) హైదరాబాద్ వేదికగా రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. హైడ్రా ద్వారా 600 ఆపరేషన్స్ పూర్తి చేశామని తెలిపారు. చట్టం అందరికీ ఒకటేనని... హైడ్రా ఎవరికీ పక్షపాతంగా వ్యవహరించదని స్పష్టం చేశారు. హైడ్రా డిజాస్టర్ కోసం కాదని.. ఆస్తుల పరిరక్షణ కోసమేనని తేల్చిచెప్పారు. సోషల్ మీడియాలో తమపై అసత్యాలు చెబుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడుతున్నాం..ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో రాష్ట్ర సర్కార్ హైడ్రాకి ఫ్రీడం ఇచ్చిందని రంగానాథ్ వెల్లడించారు. పార్టీలకు అతీతంగా తాము పనులు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. భాగ్యనగరంలో ఫాతిమా కాలేజీ లాగా చాలా స్కూల్స్, కాలేజీలు ఉన్నాయని ప్రస్తావించారు. హైడ్రాకి ఎంఐఎం, కాంగ్రెస్ అందరూ ఒకటేనని తేల్చిచెప్పారు. హైడ్రా ఎప్పుడూ సైలెంట్‌గా ఉండదన్నారు. హైడ్రా రాత్రికి రాత్రి నిర్మాణాలను కూలగొడుతుందనేది తప్పుడు ప్రచారమని తెలిపారు.



గుడిసెలు వేసిన చోట మీడియాని తీసుకెళ్లి చూపించామని... అప్పుడు ఉన్నదాని కంటే వంద గుడిసెలు ఎక్కువగా పెరిగాయని.. దాని వెనకాల కొన్ని శక్తులు ఉన్నాయని చెప్పుకొచ్చారు. గుడిసెలు వేసిన చోట జెన్యూన్‌గా ఉన్నాయా లేదా పరిశీలించి... డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.మంచి చేయాలంటే కొందరికి చెడు జరుగుతుంది.. హైడ్రా రాకపోతే... ఇప్పుడు ఉన్నవి కూడా కనపడకుండా పోయేవని రంగనాథ్ తెలిపారు. ఈ నెల 9వ తేదీన భాగ్యనగరంలో కురిసిన వర్షానికి సిటీ అతలాకుతలం అయిందని అన్నారు. లక్షమందికి మంచి చేయాలంటే కొందరికి చెడు జరుగుతుందని తెలిపారు. హైడ్రా తప్పు ఉంటే తప్పకుండా క్షమాపణ అడుగుతామని చెప్పారు. హైడ్రా చాలా నేర్చుకుందని, చాలా పనులు పూర్తి చేసిందని... తప్పులు జరిగితే.. సరి చేసుకుంటూ ముందుకెళ్తుందని వివరించారు. హైడ్రా సెటిల్‌మెంట్లకు అడ్డాగా కాకుండా.. రాజకీయాలకు అతీతంగా ముందుకు పోతుందని స్పష్టం చేశారు. ప్రజలకు నమ్మకం, విశ్వాసం కలిగేంచే విధంగా హైడ్రా పని చేస్తుందని రంగనాథ్ పేర్కొన్నారు.

# నరహరి బ్యాంకు లాకర్లలోని రూ.1.50 కోట్ల నగదు, 2.5 కిలోల బంగారం స్వాధీనం

హైదరాబాద్, జూన్ 20, : ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరిపై అవినీతి, అక్రమాస్తుల ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయనపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ దర్యాప్తును ఏసీబీ అధికారులు ముమ్మరం చేశారు. ఈక్రమంలో నరహరికి సంబంధించిన బ్యాంకు లాకర్లను బద్దలు కొట్టి కీలక ఆధారాలను సేకరించారు. నరహరి కుటుంబ సభ్యులు లాకర్ తాళాలను అందించేందుకు సహకరించకపోవడంతో, న్యాయస్థానం అనుమతి తీసుకుని ఏసీబీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కోర్టు జారీ చేసిన సెర్చ్ వారెంట్ ఆధారంగా బ్యాంకు అధికారుల సమక్షంలో లాకర్లను బద్దలు కొట్టి తనిఖీలు నిర్వహించారు. ఈ ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారం జరిగింది.ఈ సోదాల సమయంలో లాకర్లలో భారీ మొత్తంలో నగదు, బంగారం ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. లాకర్‌లో



రూ.1.50 కోట్ల నగదుతో పాటు సుమారు రెండున్నర కిలోల బంగారం లభించింది. స్వాధీనం చేసుకున్న బంగారం విలువను అధికారులు అంచనా వేస్తున్నారు. లాకర్లలో దొరికిన నగదు, బంగారానికి సంబంధించిన పత్రాలను కూడా ఏసీబీ అధికారులు పరిశీలిస్తున్నారు.అవసరమైతే ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన బ్యాంకు రికార్డులు, పన్ను వివరాలను కూడా పరిశీలించే అవకాశం ఉంది.

# టీజీ-20 లీగ్‌ను హెచ్‌సీఏ అక్రమంగా నిర్వహిస్తోంది

హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌పై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ధరమ్ గురువారెడ్డి మరోసారి సీఐడీకి ఫిర్యాదు చేశారు. టీజీ-20 లీగ్ కోసం హెచ్‌సీఏ ఏర్పాటు చేసిన బ్యాంక్ అకౌంట్లను వెంటనే నిలిపివేయాలని సీఐడీని ఆయన కోరారు. ఫిర్యాదు అనంతరం గురువారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెచ్‌సీఏ నిర్వహిస్తున్న టీజీ-20 లీగ్‌కు అనుమతి లేదని, వెంటనే దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టీజీ-20 లీగ్‌ను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అక్రమంగా నిర్వహిస్తోందన్నారు.ఈ లీగ్‌కు హెచ్‌సీఏ జనరల్ బాడీ ఆమోదం లేదని, జనరల్ బాడీ ద్వారా ఎన్నుకున్న చైర్మన్ కూడా లేరని గురువారెడ్డి ఆరోపించారు. అలాగే ఈ లీగ్ కోసం హెచ్‌సీఏ తెరిచిన బ్యాంక్ ఖాతాను నిర్వహించడానికీ అనుమతులు లేవన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పబ్లిక్ అకౌంటబిలిటీ సంస్థ అని, కానీ బైలాస్, రూల్స్‌కు విరుద్ధంగా నిర్వాహకులు నడుచుకుంటున్నారని మండిపడ్డారు. టీజీ-20 లీగ్ ఆటగాళ్ల ఎంపికలోనూ బీసీసీఐ, ఐపీఎల్ నిబంధనలు పాటించలేదని గురువారెడ్డి విమర్శించారు. టీసీఏతో కలిసి లీగ్‌లను నిర్వహించాలని కోర్టు ఆదేశాలు ఉన్నా హెచ్‌సీఏ పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. కార్పొరేట్ కంపెనీలను ఇన్‌వాల్వ్ చేసి తెలంగాణ జిల్లాల పేరుతో హెచ్‌సీఏ లబ్ధి పొందాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న బ్యాంక్ ఖాతాలను వెంటనే ఫ్రీజ్ చేయాలని గురువారెడ్డి డిమాండ్ చేశారు. రూ.46 కోట్ల నుంచి రూ.50 కోట్ల వరకు అంచనా మొత్తంతో బ్యాంక్ ఖాతా ఉందని, దాన్ని వెంటనే ఫ్రీజ్ చేయాలని సీఐడీని కోరినట్లు తెలిపారు. రూ.50 కోట్ల మేర అక్రమ లావాదేవీలు జరిగే అవకాశం ఉందని, అందుకే అకౌంట్‌ను నిలిపివేయాలని సీఐడీని కోరినట్లు పేర్కొన్నారు. మరోవైపు హెచ్‌సీఏలోని అపెక్స్, ప్రభుత్వ సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఐడీకి విజ్ఞప్తి చేసినట్లు టీసీఏ జనరల్ సెక్రటరీ ధరమ్ గురువారెడ్డి తెలిపారు.




# ప్రాజెక్టులపై కేసులు వేసి అడ్డుకున్నది కాంగ్రెస్ నాయకులే

జడ్చర్ల : బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన నీటి పారుదల ప్రాజెక్టుల పై నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ అడుగడుగునా అడ్డుకుందని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణం అంబేద్కర్ కళా భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు జిల్లా ప్రజలకు వరంలాంటిదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చేపట్టిన మొట్టమొదటి ఇరిగేషన్ ప్రాజెక్టు అని గుర్తు చేశారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు భూసేకరణకు కాంగ్రెస్ నాయకులు కేసులు వేసి అడ్డుకున్నారని ఆరోపించారు. భూసేకరణ విషయంలో కూడా కేవలం కాంగ్రెస్ నాయకులు కేసులు వేసి ప్రాజెక్టు పనులు ముందుకు సాగనివ్వలేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్దండాపూర్ ప్రాజెక్టును మొత్తం మూడు ప్యాకేజీలుగా పనులు చేపట్టామని వివరించారు. రైతులకు ఎక్కువ ప్రయోజనం చేకూర్చేందుకు ఉద్దండాపూర్ పనులు ఆలస్యంగా ప్రారంభించామని వెల్లడించారు.దాదపు ఐదు వేల కోట్లు ఉద్దండపూర్ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు చేసిందని, గడిచిన రెండున్నర కాంగ్రెస్ పాలనలో ఐదు వందల కోట్లు మాత్రమే రిలీజ్ చేశారని ఆరోపించారు. రైతులకు ఎకరానికి రూ.11 లక్షల నుంచి 16 లక్షల ముప్పై వేలకు పరిహారం కింద అందజేశామని వివరించారు. ఎన్నికల్లో రూ. 25 లక్షలకు ప్యాకేజీ



పెంచుతామని కాంగ్రెస్ మాట ఇచ్చి, ఒక్క రూపాయి కూడా పెంచలేదని విమర్శించారు. ఆర్ అండ్ ఆర్ సెంటర్ కోసం అందరినీ ఒప్పించి మూడు వందల ఎకరాలు సేకరించామని వెల్లడిం చారు. భూ నిర్వాసితులకు అడుగడుగునా అండగా ఉన్నామని తెలిపారు. ఉద్దండపూర్ విషయంలో రెండున్నర ఏండ్లు రాజకీయం చేయలేదని, నిర్వాసితులు బాగు పడటమే తమ పార్టీ ధ్యేయమని స్పష్టం చేశారు.తెలంగాణ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని పద్మా దేవేందర్ రెడ్డి విమర్శించారు. శనివారం మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రం నిర్దేశించిన కోటా మేరకే పంటలు కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం 70 లక్షల మంది రైతులకు తీవ్ర అన్యాయం చేయడమేనని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేయగా, ప్రస్తుతం రైతులను సంక్షోభంలోకి నెట్టే నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. రైతులు పండించిన ప్రతి పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతే కేంద్రబిందువుగా పాలన సాగిందని.. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ వంటి కార్యక్రమాలతో తెలంగాణ వ్యవసాయ రంగం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.రైతుల ఖాతాల్లో నేరుగా లక్ష కోట్లకుపైగా జమ చేసి, రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎన్నికల సమయంలో అన్ని పంటలను చివరి గింజ సమయంలో అన్ని పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు చేతులెత్తేయడం రైతులను మోసం చేయడమేనని విమర్శించారు. పంటల కొనుగోళ్ల విషయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను దళారుల దయాదాక్షిణ్యాలకు వదిలేస్తోందని ఆరోపించారు.గతంలో కేంద్రం కొనుగోలు చేయని పంటలను కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. ఇప్పుడు కేంద్రం కోటా మేరకే కొనుగోలు చేస్తామనడం అత్యంత బాధాకరమని అన్నారు. రైతుల ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవడం సరికాదని చెప్పారు. తెలంగాణ రైతులు పండించే ప్రతీ పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ రైతులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.

## ఏపీలో తొలి క్వాంటం ఇంక్యుబేటర్ ప్రారంభం




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ సాంకేతిక రంగాలకు కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ఇందులో భాగంగా తొలి క్వాం టం ఇంక్యుబేటర్‌ను మేధా టవర్స్‌లో ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ, ఛండీఘర్ యూనివర్సిటీ ఎండీ జై ఇందర్ సింగ్ సందు, క్వాంటం వ్యాలీ డైరెక్టర్ శ్రీధర్ ప్రారంభించారు. అనం తరం ఛండీఘర్ యూనివర్సిటీ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్ తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున మయూరి టెక్‌లో మన్నవ మోహన కృష్ణ అవగాహన ఒప్పందం (మీఖ)పై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా క్వాంటం టెక్నాలజీ, పరి శోధన, స్టార్టప్‌ల అభివృద్ధి, నైపుణ్య శిక్షణ, ఇంక్యుబేషన్ కార్యక్రమాల్లో పరస్పర సహకా రానికి మార్గం సుగమం కానుంది. దేశవ్యా ప్తంగా అగ్రగామిగా గుర్తింపు : ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ.. ఆవిష్కరణలు, స్టార్టప్‌ల ప్రోత్సాహంలో దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన ఛండీఘర్ యూనివర్సిటీతో భాగస్వామ్యం రాష్ట్ర యువతకు సువర్ణావకాశాల ను అందిస్తుందని తెలిపారు. క్వాంటం ఇంక్యుబేటర్ ద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లకు ప్రపంచ స్థాయి మెంటారింగ్, అత్యాధునిక క్వాంటం కంప్యూ టింగ్ వనరులు, పరిశ్రమలతో అనుసంధానం, పెట్టుబడిదారు లతో భాగస్వా మ్య అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. గ్లోబల్ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం : సీఎం చంద్రబాబు దూరదృష్టి, ఐటీ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో ఏపీని క్వాంటం, డీప్‌టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. క్వాంటం వ్యాలీ డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ.. క్వాంటం టెక్నాలజీ భవిష్యత్ ప్రపంచాన్ని నిర్దేశించే విప్లవాత్మక రంగమని, ఈ అవకాశాలను రాష్ట్ర యువత సద్వినియోగం చేసుకుని ప్రపంచ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు - భక్తులకు మెరుగైన ఆధ్యాత్మిక అనుభూతే లక్ష్యం

**తూర్పు గోదావరి జిల్లా:** రానున్న గోదావరి పుష్క రాల నాటికి భక్తులకు మరింత సౌకర్య వంతమైన, ఆధ్యాత్మిక అనుభూతిని కల్పించేలా ఆలయాల అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్రమో హన్ స్పష్టం చేశారు. పుష్కరాల సందర్భంగా కోట్లాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో ఘాట్లు, ఆలయాలు, మౌలిక వసతుల అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలన : తూర్పు గోదావరి జిల్లాలోని పలు పుష్కర ఘాట్లు, ప్రము ఖ దేవాలయాలను పరిశీలించిన అనంతరం రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, పుష్కర స్పెషల్ ఆఫీసర్ రాహుల్ మీనా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల దేవాదాయ, రెవెన్యూ శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. పుష్కరాల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన పనుల పురోగతిని కమిషనర్ సమీక్షించారు. 543 ఆలయాల అభివృద్ధికి




ప్రణాళిక : గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తుల్లో సుమారు 70 శాతం మంది సమీప దేవాలయాలను కూడా దర్శించుకుంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో తొమ్మిది ప్రముఖ దేవాలయాలతో పాటు ఘాట్లకు సమీపంలోని మరో 543 ఆలయాలను కూడా అధికారులు గుర్తించారు. వీటిలో 162 ఆలయాల అభివృద్ధి పనులకు ఇప్పటికే పరిపాలనా అనుమతులు మంజూర య్యాయి. టెండర్ల ప్రక్రియ పూర్తికాగా, 43 ప్రాంతాల్లో పనులు ప్రారంభమైనట్లు కమిషనర్ వెల్లడించారు. మిగిలిన ఆలయాల్లోనూ పను లను వెంటనే ప్రారంభించి వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు : పుష్కరాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్యూ లైన్లు, విశ్రాంతి షెల్టర్లు, తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీటి వసతి, విద్యుత్, పారిశుద్ధ్య సేవలను విస్తృతంగా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆలయాల సుందరీకరణ, పరిసరాల అభివృద్ధికి కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దేవాదాయ శాఖ చేపడుతున్న అన్ని క్యాపిటల్ వర్క్‌ను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పర్యావరణ హిత పుష్కరాల దిశగా : పుష్కరాల సందర్భంగా జరిగే పిండప్రదాన కార్యక్రమాల్లో ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా నియంత్రించాలని కమిషనర్ ఆదేశించారు. పర్యావరణహిత ప్రత్యామ్నాయాల ను ప్రోత్సహించేందుకు స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే అన్నదాన కార్యక్రమాలు నిర్వహించే సంస్థలను ముందుగానే గుర్తించి, ప్రత్యేక పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. భక్తులకు ఆధ్యాత్మికతతో పాటు పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు."2015వ సంవత్సరంలో రాష్ట్రం, పొరుగు రాష్ట్రాల నుంచి కూడా కోట్ల మంది భక్తులు పుష్కరాలకు వచ్చారు. అనేక మంది పుష్కర స్నానాలు కూడా చేశారు. అంతే కాకుండా దగ్గరలో ఉన్న ఆలయాలకు కూడా అనేక మంది వెళ్లారు. దాదాపు 60 నుంచి 70% మంది ఏదో ఒక దేవాలయానికి వెళ్లారు. కాబట్టి పుష్కరాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్యూ లైన్లు, విశ్రాంతి షెల్టర్లు, తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీటి వసతి, విద్యుత్, పారిశుద్ధ్య సేవలను విస్తృతంగా అందుబాటులో ఉంచాలి."

## ఒకేరోజు 17 మంది పారిశ్రామికవేత్తలతో నారా లోకేశ్ భేటీ ఏపీలో పెట్టుబడులు పెట్టాలంటూ ఆహ్వానం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను ప్రమోట్ చేయడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ కోల్‌కతాలో నిర్వహించిన ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్లీనరీలో పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. మధ్యాహ్నం ప్లీనరీ సమావేశం ముగిసిన తర్వాత ఐదు గంటల వ్యవధిలోనే 17మంది పారిశ్రామికవేత్తలను కలిసి ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా వారిని ఆహ్వానిం చారు. ఐటీసీ ఛైర్మన్ సంజీవ్ పురితో లోకేశ్ భేటీ: ఐటీసీ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్ పురితో లోకేశ్ భేటీ అయి క్రాప్ వ్యాల్యూ చైన్ క్లస్టర్లలో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలి ంచాలని, వాతావరణ మార్పులను తట్టుకుని నిలబడగలిగే వంగడాల సృష్టి, అగ్రి ఫారెస్ట్రీ, ఆదర్శ గ్రామాల నిర్మాణంలో ఏపీతో కలిసి పని చేయాలని? కోరారు. ఐటీసీ ఛైర్మన్ సంజీవ్‌పురి మాట్లాడుతూ ఐటీసీ సంస్థ ఇప్పటికే ఏపీలో నిర్వహిస్తున్న ప్రాజెక్టులు, హోటల్స్ గురించి మంత్రికి వివరించారు. సీఎస్ఆర్ నిధులతో సుస్థిర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం ద్వారా 361 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిది ద్దుతున్నామని ఆయన అన్నారు. ఏపీ తాజా



ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రోత్సా హకాలు: విక్రమ్ సోలార్ ఛైర్మన్, ఎండీ జ్ఞానేశ్ చౌదరి, సీఈఓ అరుణ మిట్టల్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన లోకేశ్ ఏపీ ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన రంగానికి అందిస్తున్న ప్రోత్సాహకాలను ఉపయోగించుకొని విక్రమ్ సోలార్ లిమిటెడ్(బీఎస్ఎల్) పవర్ హైవ్ స్టోరేజ్‌ని విస్తరించడంతో పాటు ఇంటిగ్రేటెడ్ సౌర విద్యుత్తు హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. స్టీల్ ప్లాంట్ సామర్థ్యాన్ని విస్తరించాలన్న మంత్రి: శ్యామ్ మెటాలిక్స్, ఎనర్జీ లిమిటెడ్ డైరెక్టర్ శీతల్ అగర్వాల్, సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్ చీఫ్ మెంటార్ గోపాలకృష్ణ చరణ్, రష్మీ మెటాలిక్స్ లిమిటెడ్ డైరెక్టర్ సంజీవ్ కేఆర్ పట్వారీలతో లోకేశ్ సమావే శమయ్యా రు. అ ల్యూమినియం ఫాయిల్, ఫ్లాట్-రోల్డ్ ఉత్పత్తులు, ఈవీ గ్రేడ్ అల్యూమినియం తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని శ్యామ్ మెటాలిక్స్ డైరెక్టర్ శీతల్‌ను మంత్రి కోరారు. విజయనగరంలో ఏర్పాటు చేయనున్న స్టీల్ ప్లాంట్ సాలోకేశ్ ఏపీ ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన మర్థ్యాన్ని రెండు ఎంటీపీఏకు విస్తరించాలని సూపర్ స్మెల్టర్స్ చీఫ్ మెంటర్ గోపాల్ కృష్ణ చరణ్‌కు మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఒక ఇంటిగ్రేటెడ్ స్టీల్, డక్టైల్ ఐరన్(డీఐ) పైపుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రష్మీ మెటాలిక్స్ డైరెక్టర్ సంజయ్ కేఆర్ పట్వారీని మంత్రి లోకేశ్? కోరారు. ప్రతిపాదనలను పరిశీలిస్తామన్న అనురాగ్ చౌదరి: నెల్లూరు, చిత్తూరు ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్లలో హిమాద్రి ఫేజ్-2 క్లీన్ టెక్, సిలికాన్-కార్బన్ యానోడ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాల ని హిమాద్రి కెమికల్స్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ చౌదరిని మంత్రి లోకేశ్ కోరారు. అనురాగ్‌తో భేటీ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ హిమాద్రలోకేశ్ ఏపీ ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన ది అంతర్గత పరిశోధన, అభివృద్ధి కేంద్రం సాంకేతికత ఆధారంగా ఐఐటీ-తిరుపతి, ఆంధ్ర విశ్వవిద్యాలయం భాగస్వామ్యంతో అమరావతిలో అధునాతన మెటీరియల్ ల్యాబ్ ను ఏర్పాటు చేయాలని విన్నవించారు. రాష్ట్రం లోని దేశీయ పాలిమర్, రబ్బరు, పెయింట్ ఉత్పత్తి రంగాలకు సరఫరా చేసేందుకు ఇప్పటికే విశాఖపట్నంలో ప్రాంతీయ కేంద్రాన్ని నిర్వహిస్తున్న హిమాద్రిని స్థానికంగా తన స్పెషాలిటీ బ్లాక్ కార్బన్ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం అనురాగ్ చౌదరి మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపారు. ఏపీకి విరివిగా పరిశ్రమలు వస్తే ౹ ఉపాధి అవకాశాలు మరింతగా పెరుగుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## అరుదైన వ్యాధిగ్రస్తులకు గుడ్ న్యూస్ ప్రత్యేక పాలసీపై కూటమి ప్రభుత్వం కసరత్తు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుదైన వ్యాధిగ్రస్తులకు అండగా నిలిచేందుకు ముందు కొచ్చింది. ఈ మేరకు ప్రత్యేక పాలసీ రూపొం దించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైనట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్ల డించారు. 'నేషనల్ పాలసీ ఫర్ రేర్ డిసీజె స్-2021'కు అనుగుణంగా నూతన పాలసీని త్వర గా తయారు చేసేందుకు చర్యలు చేపట్టి నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వైద్య సేవలు, బాధితు లకు తోడ్పాటును అందించేలా కార్యా చరణ రూ పొందిస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ చెప్పా రు. అలాగే మూడు రిఫరల్ కేంద్రాలు, ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. రేర్ డిసీజెస్ రిజిస్ట్రీ ఏర్పా టు, వైద్యులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు ప్రణా ళికలు రచిస్తున్నట్లు ఆయన వెల్లడ ంచారు. మరోవైపు పాలసీ తయారీపై సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు సత్యకుమార్ తెలిపారు. మంత్రి లోకేశ్ చొరవ తీసుకుని పాలసీ తయారీకి సలహాలు, సూచనలు ఇచ్చినట్లు చెప్పారు. అరుదైన వ్యాధిగ్రస్తులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి సత్యకుమార్ ధీమా వ్యక్తం చేశారు.

## ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎండీ ఆర్కేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు

**అమరావతి, జూన్ 20, :** ఏబీఎన్--ఆంధ్ర జ్యోతి సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా ఆంధ్ర ౖప్రదేశ్ మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసార్థి, టీడీపీ ఏపీ పల్లా శ్రీని వాసరావు శుభాకాంక్షలు తెలిపారు. మీడియా రంగంలో ఆర్కే చేసిన సేవలను గుర్తుచేస్తూ నేతలు ప్రశంసలు కురిపించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు ( తన శ (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేస్తూ, నాలుగు దశాబ్దాలుగా సిద్ధాంతపరమైన జర్నలిజం కొనసాగిస్తూ సమాజ హితం కోసం ఆర్కే నిలబడ్డారని ప్రశంసించారు. ప్రజల పక్షాన నిజాలను నిర్భయంగా ప్రదర్శించిన జర్నలిస్టుగా వేమూరి రాధాకృష్ణను అభివర్ణి ంచారు. ఆయన నిర్వహించే 'ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే', 'కొత్తపలుకు' వంటి కార్యక్రమాలు సమా జాన్ని చైతన్యపరుస్తున్నాయని పేర్కొన్నారు. ఆయనకు ఆరోగ్యకరమైన, దీర్ఘాయుష్షు ఉండాలని ఆకాంక్షించారు అచ్చెన్నాయుడు. మీడియా రంగంలో ఆర్కే ప్రత్యేక ముద్ర



వేశారు: మంత్రి కొలుసు పార్థసారథివేమూరి రాధాకృష్ణకు జన్మదినం సందర్భంగా ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. మీడియా రంగంలో ఆర్కే ప్రత్యేక ముద్ర వేశారని, ప్రజా సమస్యలపై ఆయన చూపిన నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఆర్కే మరింత సుఖసంతోషాలతో వర్ధి ల్లాలని ఆకాంక్షించారు మంత్రి కొలుసు పార్థసారథి వేమూరి రాధాకృష్ణకు జన్మదినం సందర్భంగా టీడీపీ ఏపీ అధ్యక్షుడు, గాజువాక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వ్యసనం లేని సాంకేతికత విధానం అవసరం

**అమరావతి:** దేశానికి ఆధ్యాత్మిక హబ్‌గా ఆంధ్రప్రదేశ్ మారనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాజధాని అమరావతిలోని ఉండవల్లి గుహల వద్ద యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. రాందేవ్ బాబా శిక్షణలో జరుగుతున్న యోగా సాధనను తిలకించారు. ఈ సందర్భంగా వివిధ రకాల యోగా ప్రక్రి యలను రాందేవ్ బాబా సీఎంకు వివరి ంచారు. యగాకు రాందేవ్ బాబా మంచి గుర్తిం పు తీసుకొచ్చారని సీఎం చంద్రబాబు అన్నారు. యోగా సాధనతో ఆయన అద్భుతాలు సృష్టిస్తు న్నారని కొనియాడారు. ఆయన శిక్షణలో యువత యోగాసనాలు అద్భు తంగా ఉన్నాయ న్నారు. ప్రస్తుతం సమాజంలో యువత చాలా ఒత్తిడితో ఉందన్న సీఎం ఆధ్యాత్మికతతో కూడిన సాంకేతికత చాలా అవసరమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 190 దేశాలు యోగాను అనుసరిస్తు న్నాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 31శాతం ఉన్న పచ్చదనాన్ని 50 శాతానికి



పెంచడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. వ్యసనం లేని సాంకేతి కత విధానం అవసరం: ఉరుకులు, పరుగుల జీవితంలో ఒత్తిడిని అదిగమించేందుకు వ్యసనం లేని సాంకేతికత విధానం అవసరమని ముఖ్యమ ంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనికి ఆధ్యాత్మికత, యోగా ఎంతో ఉపకరిస్తుం దన్నారు. అమరావతిలోని ఉండవల్లి గుహల వ్దద యోగా గురు రాందేవ్ బాబా నిర్వహించిన యోగా సాధన కార్యక్రమాన్ని చంద్ర బాబు తిలకించారు. దేవతల రాజధాని అమరావతిలో యోగా సాధన అంద మైన ఆలోచన అని అన్నారు. దేవతల రాజధాని అమరావతి స్ఫూర్తితో ప్రజారా జధాని నిర్మిస్తున్నా మని ముఖ్య మంత్రి వెల్లడించారు. కాలుష్యంలేని రాజధాని నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు చెప్పారు. ప్రజా రోగ్యం కోసం తెచ్చిన సంజీవని ప్రాజెక్టులో యోగా సాధన, ప్రాణామయం వంటివి కూడా చేరుస్తున్నామన్నారు. రాజధానిని పచ్చదనంతో విలసిల్లేలా: రాందేవ్‌బాబా మాట్లాడుతూ అభివృద్ధి, విజన్ కలిగిన సీఎం చంద్రబాబు అని కితాబిచ్చారు. ప్రధాని వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా సీఎం కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు తరహాలో ప్రతి ముఖ్యమంత్రి పని చేస్తే వికసిత్ భారత్ 2047 లక్ష్యం ముందుగానే సాకారమవుతుందన్నారు. సీఎం చంద్రబాబు ప్రకృతి ప్రేమికుడు, సాంస్కృతిక ప్రియుడు, యోగ ప్రేమికుడు సర్వజన ప్రేమికుడని రాందేవ్ బాబా కొనియాడారు. రాజధానిని పచ్చదనంతో విల సిల్లేలా చేస్తున్నారని ప్రశంసించారు. దేవతల రాజధాని అమరావతి ఇప్పుడు యోగ రాజధాని అయిందని చెప్పారు. వివిధ ఆసనాలు వేసిన రామ్‌దేవ్ బాబా: సీఎం చంద్రబాబు ఎదుట రామ్ దేవ్ బాబా చక్రాసనం, వృశ్చికాసనం, మయూరాసనం, హనుమానాసన్, రాజ్ కపోతాసన్, పవర్ యోఇప్పుడు యోగ రాజధాని అయిందని గా వంటి ప్రక్రియలను ప్రదర్శించారు. ఈ వయస్సులో కూడా చంద్రబాబు ఆరోగ్యంగా ఉన్నారని రామ్ దేవ్ బాబా వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు అభివృద్ధి, విజన్ కలిగిన ముఖ్యమంత్రి అంటూ కితాబిచ్చారు. ప్రధాని వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని బాబా రామ్ దేవ్ తెలిపారు.

## బాలుడి వైద్యానికిరూ.9 లక్షలు సాయం మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్

**అమరావతి:** ప్రమాదకర వ్యాధితో బాధపడు తున్న 11 నెలల బాలుడి వైద్యానికి మంత్రి లోకేశ్ చేయూ తనిచ్చారు. గత నెల 22న మంత్రి లోకేశ్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గ పర్యటనకు వచ్చారు. అప్పుడు ముద్దనూరు మండలం యామవరం గ్రామానికి చెందిన బాలుడు శ్రీవిష్ణు తల్లిదండ్రులు లోకేశ్?ను కలిశారు. తమ కుమారుడి అనారోగ్య పరిస్థితిని వివరించి సాయం చేయాల ని కోరారు. బాలుడి వైద్యానికి సాయం చేస్తానని మంత్రి లోకేశ్? వారికి హామీ ఇచ్చారు. మాట నిలబెట్టుకున్నారు: ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 9 లక్షలు మంజూరు చేయించారు. జమ్మలమ డుగు టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కడప టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు భూపేష్ రెడ్డి బాలుడి తల్లిదండ్రులకు చెక్కును అందజేశారు. సాయం చేసినందుకు




మంత్రి లోకేశ్‌కు బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞ తలు తెలిపారు.'బాబుకు పుట్టుకతోనే జన్యు సంబంధిత వ్యాధి ఉంది. దాన్ని నయం చేయిం చడానికి చాలా అస్పత్రుల చుట్టూ తిరిగాం. పలు ఆస్పత్రుల్లో చికిత్స వైద్య పరీక్షల అనం తరం బోన్‌మ్యారో ట్రాన్సాక్షన్ చెయ్యాలని డాక్టర్లు చెప్పారు. లోకేశ్ కడప జిల్లా జమ్మలమ డుగు నియోజకవర్గ పర్యటనకు వచ్చినప్పుడు బాబుతో సహా వెళ్లి ఆయనను కలిశా. అండగా ఉంటానని మాటిచ్చారు. ఇప్పుడు చికిత్స కోసం ఆర్థిక సాయం అందిస్తున్నారు.' -సాయికు మార్, బాలుడి తండ్రిచిన్నారులకు అండగా: చిన్నారుల జీవితం డబ్బుతో ముడిపడకూడదు అనే స్పష్టమైన లక్ష్యంతో గతంలోనే మంత్రి నారా లోకేశ్ ప్రాజెక్ట్ పునర్వికకు శ్రీకారం చుట్టా రు. 11 నెలల చిన్నారి పునర్వికకు ప్రాణరక్షక ఇంజెక్షన్ ఇవ్వడం ప్రత్యక్షంగా చూసిన క్షణం ఆయనను లోతుగా కదిలించింది. చిన్నారి పునర్విక ప్రాణాలను కాపాడేందుకు రూ.16 - భవిష్యత్తులో మరెవరూ ఎదుర్కొనకూడదనే సంకల్పంగా మారింది. ఆ మేరకు జన్యు సంబంధిత వ్యాధులతో బాధ పడేవారికి అండగా ఉండి, వైద్యానికి సాయం చెయ్యాలని నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే.

## అన్నదాత సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం

**అమరావతి, జూన్ 20:** 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' తొలి విడత నిధులను (శనివా రం) విడుదల చేయనున్నట్లు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. 46.85 లక్షల రైతు కుటుంబాలకు రూ.3,125 కోట్లు జమ కానున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు లింగంగుంట్ల నుంచి నిధుల ను విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేల చొప్పున జమ అవుతాయన్నారు. రాష్ట్ర వాటాగా రూ. 2,342. 92 కోట్లు విడుదల చేయనుండగా, కేంద్ర పీఎం కిసాన్ వాటాగా రూ.782.55 కోట్లు జమకానున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ హామీల అమలులో మరో కీలక అడుగు పడిందని మంత్రి తెలిపారు. రైతుల పెట్టుబడి భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని తెలిపారు. అన్నదాతల



సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నేరుగా రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ నిధులు జమ కానున్నాయన్నారు. రైతు కుటుంబాల ఆర్థిక భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అన్నదాత సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్రం గందరగోళానికి ముగింపు నాగ్‌పూర్ విద్యార్థికి స్వస్థలంలోనే సెంటర్‌ను కేటాయించిన ఎన్‌టీఏ




**నాగ్‌పూర్:** నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్‌కు సిద్ధమ వుతున్న మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన ఓ విద్యార్థికి జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) షాకింగ్ అనుభవాన్ని మిగిల్చింది. పరీక్ష కేంద్రం ఎంపికలో చోటుచేసుకున్న పొరపాటు కాం ణంగా, నాగ్‌పూర్‌లో పరీక్ష రాయాల్సిన విద్యార్థికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని అబుదాబి కేంద్రాన్ని కేటాయించారు. పరీక్షకు కేవలం ఒక్కరోజు ముందు ఈ విషయం బయటపడ టంతో విద్యార్థి కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది. దీనిపై స్పందించిన ఎన్?టీఏ సమస్య ను పూర్తిగా పరిష్కరించామని స్పష్టం చేసింది. నాగ్‌పూర్‌కు బదులుగా అబుదాబి కేంద్రంస ంబంధిత విద్యార్థి మొదట నిర్వహించిన నీట్ పరీక్షకు నాగ్‌పూర్‌లోని సరస్వతి విద్యాలయ కేంద్రంలో పరీక్ష రాశాడు. అయితే ప్రశ్నపత్రం లీకేజీ వివాదం నేపథ్యంలో పరీక్షను మళ్లీ నిర్వహించాలని నిర్ణయించడంతో, రీ-ఎగ్జామినేషన్ కోసం కొత్త అడ్మిట్ కార్డు విడుదలైంది. అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసిన విద్యార్థి కుటుంబం అందులో పరీక్ష కేంద్రంగా యూఏఈలోని అబుదాబి ఇండియన్ స్కూల్ పేరు ఉండటం చూసి ఆశ్చర్యానికి గురైంది. దరఖాస్తు సమయంలో మొదటి ప్రాధాన్యంగా నాగ్‌పూర్, తరువాత వార్ధా, భండారా నగరాలను మాత్రమే ఎంపిక చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబం ఆందోళనఈ విషయంపై విద్యార్థి తండ్రి మహ్మద్ తాలిబ్ స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్ష కోసం తమ కుమారుడిని విదేశాలకు పంపే పరిస్థితి లేదని చెప్పారు. "మా బిడ్డకు పాస్‌పోర్ట్ కూడా లేదు. పరీక్షకు ఒక్కరోజు మాత్రమే ఉండగా విదేశీ ప్రయాణ ఏర్పాట్లు చేయడం అసాధ్యం. మేము ఎప్పుడూ నాగ్‌పూర్‌నే ఎంపిక చేశాం. అబుదాబి కేంద్రం ఎలా కేటాయించారో అర్థం కావడం లేదు" అని ఆయన తెలిపారు. ఎన్‌టీఏకు ఫిర్యాదుఈ ఘటనపై కుటుంబ సభ్యులు వెంటనే ఎన్‌టీఏ హెల్ప్‌లైన్‌ను సంప్రదించారు. ఫిర్యాదును స్వీకరించిన అధికారులు సాంకేతిక లేదా పరిపాలనా పొరపాటు జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా గుర్తించినట్లు సమా చారం. వివరాలను పరిశీలించిన అనంతరం సవరి ంచిన అడ్మిట్ కార్డును జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు వెల్లడిం చారు. ఎన్‌టీఏపై విమర్శలుమాజీ మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ అనీస్ అహ్మద్ ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. పరీక్ష నిర్వహణలో ఇది తీవ్రమైన నిర్లక్ష్యానికి నిదర్శ నమని వ్యాఖ్యానించారు. విద్యార్థికి వెంటనే నాగ్‌పూర్ లేదా సమీప నగరంలో పరీక్ష కేంద్రాన్ని కేటాయించి సమస్యను పరిష్కరించాల ని ఎన్‌టీఏను కోరారు. ఇటీవల పరీక్షల నిర్వహణపై ఇప్పటికే అనేక విమర్శలు ఎదుర్కొంటున్న ఎన్‌టీఏకు ఈ ఘటన మరోసారి ఇబ్బందికర పరిస్థితిని తీసుకొచ్చిందని ఆయన పేర్కొన్నారు. నాగ్‌పూర్ విద్యార్థికి స్వస్థలంలోనే సెంటర్అబుదాబి కేంద్రం కేటాయింపుపై ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్ స్పందించారు. పరీక్ష కేంద్రం సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. విద్యార్థికి ప్రస్తుతం నాగ్‌పూర్‌లోనే పరీక్ష కేంద్రం కేటాయించామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. దీంతో విద్యార్థి కుటుంబం ఊపిరి పీల్చుకుంది. రీ-ఎగ్జామినేషన్‌కు భారీ భద్రతా ఏర్పాట్లుమరోవైపు, జూన్ 21న నిర్వహించనున్న నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్ కోసం ఎన్‌టీఏ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసింది. ప్రశ్నపత్రాలు, ఇతర గోప్యమైన పరీక్షా సామగ్రిని జీపీఎస్ సదుపాయం కలిగిన వాహనాల్లో పోలీసు భద్రత మధ్య తరలిస్తున్నట్లు తెలిపింది. పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ నిఘా, ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ధృవీకరణ, రియల్‌టైమ్ మానిటరింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. పరీక్ష నిర్వహణ కోసం నగర సమన్వయకర్తలు, పరిశీలకులు, కేంద్రాల సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు, జిల్లా యం త్రాంగం అధికారులు, పోలీసు సిబ్బంది కలిపి రెండు లక్షలకు పైగా సిబ్బందిని నియమి ంచినట్లు పేర్కొంది. 22.79 లక్షల మంది అభ్యర్థులునీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్ దేశవ్యాప్తంగా 551 నగరాల్లో, విదేశాల్లోని 14 నగరాల్లో నిర్వహించనున్నారు. మొత్తం 22.79 లక్షలకుపైగా మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు అంచనా. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు పెన్-అండ్-పేపర్ విధానంలో జరగను ంది. అభ్యర్థులు ఉదయం 11 గంటల నుంచి మధ్యా హ్నం 1.30 గంటల మధ్య పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, 1.30 గంటల తర్వాత ఉండదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది.

# విమానాశ్రయంలో తుపాకీతో వ్యక్తి.. తన భద్రతపై అభిషేక్ బెనర్జీ ఆందోళన





**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా ఎయిర్‌పోర్ట్‌లో ఒక వ్యక్తి గన్‌తో హల్ చేశాడు. అక్కడి సెక్యూరిటీ సిబ్బంది అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఆ ఎయిర్‌పోర్ట్‌లో విమానం దిగినప్పుడు ఈ సంఘటన జరిగింది. ఈ నేపథ్యంలో తన భద్రతపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చేతిలో పిస్టల్ ఉన్న అతడు బీజేపీ వ్యక్తి అని, ఎంతకైనా తెగించ డానికి కొందరు సిద్ధంగా ఉన్నారని ఆరోపిం చారు. కాగా, అభిషేక్ బెనర్జీ శనివారం దీని గురించి ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు. 'నిన్న రాత్రి నేను ఢిల్లీ నుంచి కోల్‌కతా విమానాశ్రయంలో దిగిన కొద్దిసేపటికే ఒక దిగ్భ్రాంతికరమైన సంఘటన జరిగింది. ఆయుధాలు ధరించిన వ్యక్తులను పట్టుకున్నారు. ఇది భద్రతపై, అలాగే కొందరు ఎంతకైనా తెగించడానికి సిద్ధంగా ఉన్నారనే విషయంపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది' అని అందులో పేర్కొన్నారు. పిస్టల్ వంటి ఆయుధాన్ని చేతిలో పట్టుకున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న వీడియో క్లిప్‌ను ఆయన షేర్ చేశారు. మరోవైపు టీఎంసీ తిరుగు బాటు ఎంపీలు త్రిపురకు చెందిన 'నేషనల్ సిటి జన్స్ పార్టీ ఆఫ్ ఇండియా' పార్టీలో విలీన మయ్యారు. ఈ నేపథ్యంలో టీఎంసీ ప్రధాన కార్యదర్శి అయిన అభిషేక్ బెనర్జీ శుక్రవారం ఢిల్లీ వెళ్లారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి తిరుగుబాటు ఎంపీలపై ఫిర్యాదు చేశారు. ఆ కోల్‌కతా చేరుకున్న తర్వాత ఎయిర్‌పోర్ట్‌లో ఈ సంఘటన జరిగినట్లు టీఎంసీ పేర్కొంది.

# ఎఫ్‌ఏటీఎఫ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఐఏఎస్ అధికారి




**మధ్యప్రదేశ్:** ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు తాజాగా కీలక బాధ్యతలు లభించాయి. టెర్రరిస్టుల ఆర్థికమూలాలు, అక్రమ నగదు రవాణా నెట్వర్క్‌లను దెబ్బతీసేందుకు ఏర్పాటు చేసిన ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్‌ఏటీఎఫ్)కు వైస్‌ప్రెసిడెంట్‌గా మధ్యప్రదేశ్ కేడర్ ఐఏఎస్ అధికారి వివేక్ అగర్వాల్ ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ వేదికగా వెల్లడిం చారు. ఉగ్రవాదులకు నిధులు అందకుండా అంతర్జాతీయంగా చేపడుతున్న చర్యల్లో భార త్‌కు పెరుగుతున్న ప్రాధాన్యానికి ఇది నిదర్శ నమని రణధీర్ జైస్వాల్ చెప్పారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు ఇది ఒక భారీ విజయమని వ్యాఖ్యానించారు. ఎఫ్‌ఏటీఎఫ్‌లో ఒక భారత అధికారికి ఇంతటి కీలక బాధ్యతలు దక్కడం ఇదే తొలిసారి. ఐఏఎస్ అధికారి వివేక్ అగర్వా ల్ ప్రస్తుతం కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సెక్రటరీగా ఉన్నారు. అంతకుముందే, కేంద్ర ప్రభుత్వంతో పాటు పంజాబ్, మధ్యప్రదేశ్‌లో వివిధ స్థాయిల్లో పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. మధ్యప్రదేశ్ కేడర్‌లో చీఫ్ సెక్రటరీ గ్రేడ్ అధికారిగా 2025లో పదోన్నతి సాధించారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కం పెనీస్ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా నుంచి సీఎ స్(ఇంటర్) కూడా చేశారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో అంతర్జాతీయ ఆర్థిక వ్యవ స్థలకు సంబంధించి ప్రత్యేక కోర్సు కూడా చేశారు.

# 'పిల్లల భవిష్యత్తుతో జూదం ఆడొద్దు'- నీట్ పరీక్ష కేంద్రం వివాదంపై రాహుల్ ఫైర్



**న్యూ ఢిల్లీ :** నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్‌కు నాగ్‌పూర్‌కు చెందిన ఓ విద్యార్థికి పొరపాటున అబుదాబిలోని పరీక్ష కేంద్రం కేటాయించిన ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ సర్కార్?పై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలోని విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం జూదం ఆడటం మానుకోవాలి అంటూ ఆయన మండిపడ్డారు. ఈ ఘటన విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడికి నిదర్శనమని పేర్కొన్న రాహుల్, విద్యా వ్యవస్థ మరింత సున్నితంగా, బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు.'నాగ్?పూర్?కు చెందిన విద్యార్థి నెలరోజులుగా నీట్ రీ-ఎగ్జామ్ కోసం సిద్ధమవుతున్నాడు. పరీక్షకు ఒక్కరోజు ముందు అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసుకున్నాడు. అందులో పరీక్ష కేంద్రం అబుదాబి ఉంది. ఆ విద్యార్థికి పాస్‌పోర్ట్ లేదు. కుటుంబానికి విదేశాలకు పంపే ఆర్థిక స్థోమత లేదు. అంత తక్కువ సమయంలో ప్రయాణ ఏర్పాట్లు కూడా అసాధ్యం. దీంతో అతడు రాత్రంతా ఏడుస్తూ గడిపాడు. పరీక్ష రాయనని కూడా చెప్పాడు. ఆ పరిస్థితిలో అభ్యర్థి ఎంత మానసిక ఒత్తిడిని ఎదుర్కొన్నాడో ఊహించగలమా?" అని రాహుల్ ప్రశ్నించారు.'అలాంటి వ్యవస్థకు పరీక్షలు నిర్వహించే హక్కు లేదు'ఒక విద్యార్థి తన సొంత నగరంలో కూడా పరీక్ష కేంద్రం పొందలేని పరిస్థితి ఎలా వచ్చిందని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. అసలు ఇలాంటి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ విద్యార్థి కూడా పరీక్ష కేంద్రానికి చేరుకోలేని పరిస్థితిని ఎదుర్కోకూడదని అన్నారు. కానీ వాస్తవానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సహనాన్ని ఎన్‌టీఏ పరీక్షిస్తోందని ఆయన విమర్శించారు. ఒక విద్యార్థికి స్వస్థలంలో కేంద్రం కేటాయించలేని వ్యవస్థ, విదేశీ కేంద్రాన్ని కేటాయించే స్థాయికి చేరితే అలాంటి వ్యవస్థకు పరీక్షలు నిర్వహించే హక్కు లేదని వ్యాఖ్యానించారు. ఇదే విషయాన్ని తాను ఇటీవల రాజస్థాన్‌లోని కోటాలో నిర్వహించిన విద్యార్థుల సమావేశంలో కూడా చెప్పానని గుర్తుచేశారు. ప్రస్తుతం దేశంలో అమలవుతున్నది విద్యా వ్యవస్థ కాదని, ఒక తరం యువత డబ్బు, సమయం, మానసిక ప్రశాంతతను దోచుకునే వ్యవస్థగా మారిందని ఆరోపించారు. నాగ్?పుర్?కు చెందిన అభ్యర్థికి పరీక్ష కేంద్రం అబుదాబిని కేటాయించింది. దీనిపై ఆ అభ్యర్థి ఎన్‌టీఏ హెల్ప్‌లైన్‌కు ఫోన్? చేసి ఫిర్యాదు చేశాడు. దీనిపై స్పందించిన ఎన్?టీఏ సాంకేతిక లోపం వల్ల ఇలా జరిగినట్లు పేర్కొంది. సదరు అభ్యర్థికి నాగ్‌పుర్‌లోనే ఓ పరీక్షా కేంద్రాన్ని కేటాయించనున్నట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా పరీక్ష కేంద్రాల్లో మాక్? డ్రిల్‌మరోవైపు నీట్ రీ-ఎగ్జామ్ సందర్భంగా శనివారం దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్?ను నిర్వహిస్తున్నారు. పరీక్షా కేంద్రాల్లో సన్నద్ధతను పరిశీలించడంతోపాటు వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయం కోసం ఈ మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రాత్రి 8 గంటల వరకు ఈ మాక్? డ్రిల్?ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పోలీసులు, పారామిలిటరీ దళాలతో సహా 2.5 లక్షలకు పైగా భద్రతా సిబ్బందిని 5,000కు పైగా పరీక్ష కేంద్రాల వద్ద మోహరించారు. ఇదిలా ఉండగా ఎన్?టీ కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. నీట్-యూజీ 2026 రీ- ఎగ్జామ్ ఆదివారం దేశవ్యాప్తంగా 551 నగరాల్లో, విదేశాల్లోని 14 నగరాల్లో నిర్వహించనున్నారు. మొత్తం 22.79 లక్షలకుపైగా మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు అంచనా. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు పెన్-అండ్-పేపర్ విధానంలో జరగనుంది. అభ్యర్థులు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల మధ్య పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, 1.30 గంటల తర్వాత ప్రవేశానికి అనుమతి ఉండదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఈ పరీక్ష సజావుగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు విస్తృతమైన భద్రతతోపాటు పరిపాలనాపరమైన చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలో వెనుకబడ్డ తూర్పు భారత్



**మయూర్‌భంజ్ జిల్లా:** కాంగ్రెస్ పాలనలో తూర్పు భారత్ అభివృద్ధికి దూరంగా ఉండిపోయిందని, అయితే ప్రస్తుతం అదే ప్రాంతం దేశ ప్రగతి, అభివృద్ధికి ప్రధాన ద్వారంగా మారుతోందని ప్రధాన మంత్రి నరేం ద్ర మోదీ అన్నారు. ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మయూ ర్‌భంజ్ జిల్లా రైరంగ్‌పుర్‌లో నిర్వహించిన 'వికా స్ రా ధారా ఒడిశా సారా' కార్యక్రమంలో ఆయ న పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలకు సంబంధించిన సుమారు రూ.47,600 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించడంతో పాటు కొత్త పనులకు శంకుస్థాపనలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. సభలో మాట్లాడిన ప్రధాని మోదీ, తూర్పు భారత అభివృద్ధినే దేశ అభివృద్ధికి పునాదిగా కేంద్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు. అందుకే పూర్వోదయ విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన తూర్పు రాష్ట్రాలు ఇప్పుడు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నా రు. ఒడిశా వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని అన్నారు. రాష్ట్రంలో ఉన్న సహజ వనరు లను అవకాశాలుగా మార్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. పెద్ద ఎత్తున పెట్టు బడులు రాష్ట్రానికి వస్తున్నాయని, కొత్త పరిశ్ర మలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఉత్కర్ష్ ఒడిశా వంటి కార్యక్రమాల ద్వారా దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని పేర్కొ న్నారు. ఇప్పటివరకు దాదాపు రూ.20 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు రాష్ట్రా నికి వచ్చాయని వెల్లడించారు. రాష్ట్రపతికి శు భాకాంక్షలుఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజే శారు ప్రధాని. ఒడిశా కుమార్తెగా ప్రారం భమైన ఆమె ప్రయాణం దేశ అత్యున్నత పదవికి చేరుకుందని కొనియాడారు. రాష్ట్రపతి వ్యక్తిత్వం, సేవా భావం, అంకితభావం మయూర్‌భంజ్ మాత్రమే కాకుండా మొత్తం ఒడిశా గుర్తింపును మరింత బలోపేతం చేశాయని చెప్పారు. 'ఈ రోజువ్యక్తిత్వం, సేవా భావం, అంకితభావం రాష్ట్రపతి జన్మదినం కావడం విశేషం. ఆమె స్వగ్రామానికి వెళ్లి శు భాకాంక్షలు తెలియ జేసే అవకాశం నాకు లభించింది. రాష్ట్రపతితో కలిసి పహాడ్‌పుర్ గ్రామాన్ని కూడా సందర్శిం చాను' అని మోదీ తెలిపారు. పహాడ్‌పుర్‌కు సోలార్ విలేజ్ గుర్తింపుపహాడ్‌పుర్ గ్రామాన్ని త్వరితగతిన సోలార్ విలేజ్‌గా అభివృద్ధి చేస్తా మని ప్రధాని ప్రకటించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి సౌర విద్యుత్ అందించేలా చర్యలు చేపడతామని చెప్పారు. కోణార్క్ సూర్యదేవా లయానికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నట్లే, పహాడ్‌పూర్ కూడా భవిష్యత్తులో సోలార్ విలేజ్‌గా ప్రత్యేక స్థానం సంపా దిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన యువతకు అవకాశాలుగిరిజన సమాజ అభ్యున్నతి కేంద్ర చేశారు. గిరిజన యువతకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా సుమారు 500 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేశామని తెలిపారు.

# 20 ఏళ్ల తర్వాత సంచలన తీర్పు నింబాల్కర్ హత్య కేసులో మాజీ మంత్రికి విముక్తి



**మహారాష్ట్ర :** రెండు దశాబ్దాలుగా మహారాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా ఉన్న పావ న్‌రాజే నింబాల్కర్ హత్య కేసులో కీలక పరి ణామం చోటుచేసుకుంది. ముంబైలోని ప్రత్యేక సీబీఐ కోర్టు ఈ కేసులో మహారాష్ట్ర మాజీ హోం మంత్రి, పద్మసింహ్ పాటిల్‌తో పాటు మొత్తం తొమ్మిది మందిని నిర్దోషులుగా ప్రకటించింది. దాదాపు 20 సంవత్సరాల పాటు సాగిన ఈ కేసులో 128 మంది సాక్షులను విచారించిన అనంతరం కోర్టు ఈ తీర్పు వెలువరించింది .2006 జూన్ 3న కాంగ్రెస్ నేత పావన్‌రాజే నింబాల్కర్ తన డ్రైవర్ సమద్ అబ్దుల్ వాహిద్ కాజీతో కలిసి ప్రయాణిస్తుండగా నవీ ముంబైలోని కలంబోలి ప్రాంతంలో దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో నింబాల్కర్, ఆయన డ్రైవర్ మరణించారు. ఈ హత్యలకు రాజకీయ శత్రుత్వమే కారణమని దర్యాప్తు సంస్థలు అప్పట్లో వెల్లడించాయి. నింబాల్కర్‌ను రాజకీయంగా తొలగించేందుకు పద్మసింహ్ పాటిల్ కుట్ర పన్నారని, దానికి పలువురు సహకరించారని సీబీఐ పేర్కొంది దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ కేసులో తీర్పు వచ్చింది . నిందితులపై అభియోగాలు నిరూపించేందుకు తగిన ఆధారాలు లేవని ప్రత్యేక సీబీఐ కోర్టు పేర్కొంది. దీంతో పద్మసిం హ్ పాటిల్ సహా మిగతా నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటించింది. కోర్టు తీర్పుపై సీబీఐ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ తీర్పును

# బంగ్లాదేశ్‌లో హిందువుల నిరసన.. ఢాకాలో భారీ ర్యాలీ




**బంగ్లాదేశ్:** మళ్లీ ఉద్రిక్తతలు చెలరేగాయి. శ్రీరాముడి చిత్రంపై చెప్పు ఉంచి తమ మతవిశ్వాసాలను అవమానించారంటూ రాజధాని ఢాకాలో హిందువులు కాగడాలు, కొవ్వొత్తులతో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. జై శ్రీరామ్ అంటూ పెద్ద ఎత్తున నినదించారు. ఉత్తర గాయిబంద జిల్లాలో శ్రీశ్రీ రాధాగోవింద దేవాలయ కమిటీ 81 అడుగుల శ్రీరాముడి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు రంగంలోకి దిగింది. అయితే, అతివాదుల నుంచి బెదిరింపులు రావడంతో కార్యక్రమం వాయిదా పడింది. ఈ నేపథ్యంలో తాజాగా కొందరు అవమానకర చర్యలకు దిగడంతో పరిస్థితి మరోసారి ఉద్రిక్తంగా మారినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో ఢాకాలో వేల మంది హిందువులు నిరసనకు దిగారు. పలు హిందూ సంఘాల ఆధ్వర్యంలో జై శ్రీరామ్ అని నినదిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.

# ఇక గ్రూపులు లేవు షిండే నేతృత్వంలోనిదే అసలైన శివసేన



**కొల్హాపూర్, జూన్ 20:** మహారాష్ట్ర రాజకీయాల్లో మరోసారి పెను తుఫాను చెలరేగింది. శివ సేన(ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) పార్టీలో తీవ్ర తిరుగుబాటు వ్యూహాలు నడుస్తున్నాయనే వార్తల నడుమ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా శని వారం) చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి. శివసేనలో ఇక ఎలాంటి గ్రూపులు లేవని, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే నేతృత్వంలో నడు స్తున్నదే ఏకైక అసలైన శివసేన అని ఆయన స్పష్టం చేశారు. కొల్హాపూర్‌లో జరిగిన బహిరం గ సభలో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.'షిండే గ్రూప్' అనాల్సిన అవసరం లేదుసభను ఉద్దేశించి అమిత్ షా మాట్లాడుతూ.. 'గతంలో మనం ఏకనాథ్ షిండే పేరును ప్రస్తావిస్తూ 'శివసేన షిండే గ్రూప్' అని పిలవాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు రాష్ట్రంలో ఎలా ంటి గ్రూపులు లేవు. ఒకే ఒక్క శివసేన ఉంది. అది షిండే నేతృత్వంలోనిదే' అని ప్రకటి ంచారు. అంతకుముందు కొల్హాపూ ర్‌లోని ప్రము ఖ మాతా అంబాబాయి ఆలయాన్ని సందర్శించి న అమిత్ షా.. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా చేపట్టబోయే ఆలయ ఆధునీకీకరణ, కారిడార్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థా పన చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుని చ్చిన 'వికాస్ భీ, విరాసత్ భీ(అభివృద్ధి, వారస త్వం)' అనే సంకల్పంతోనే దేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనం జరుగుతోందని, మహారాష్ట్రలోని అన్ని జ్యోతిర్లింగాలు, శక్తి పీఠాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తోందని అమిత్ షా ఈ సందర్భంగా చెప్పారు. ఉద్ధవ్ ఠాక్రే పార్టీలో 'ఆపరేషన్ టైగర్'మరోవైపు.. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. ఆ పార్టీకి చెందిన పలువురు పార్లమెంట్ సభ్యులు సమూహంగా ఏర్పడి ఏకనాథ్ షిండే వైపు వెళ్లేందుకు సిద్ధమయ్యారని, దీనికి 'ఆపరేషన్ టైగర్'అని పేరు పెట్టినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలు ఉద్ధవ్ వర్గంలో తీవ్ర కలకలం రేపుతున్నాయి. పార్టీ ఎంపీల బహిరంగ అసమ్మతి, బెదిరింపులు, చట్టపరమైన చర్యల హెచ్చరికలతో ఉద్ధవ్ శిబిరంలో కలవరం మొదలైంది.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL-MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com